జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 51 | హైదరాబాద్, డిసెంబరు 16 శుక్రవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# పోటెత్తిన అభిమానం..

## ఢిల్లీ వీధులు గులాబీమయం..

హైదరాబాద్, : ఢిల్లీ నడిబొడ్డున బీఆర్ఎస్ జాతీయ పార్టీ ఆవిర్భావం అనంతరం గురువారం రెండో రోజు కూడా ఢిల్లీలో బిఆర్ఎస్ అధినేత, సీఎం కేసిఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ కొనసాగింది. సీఎం కేసీఆర్ అందరికీ అందుబాటులో ఉంటూ సందర్శకులు, ప్రజా ప్రతినిధులతో గురువారం రోజంతా బిజీబిజీగా గడిపారు. బిఆర్ఎస్ జాతీయ కార్యాలయ ప్రారంభ వేడుకల్లో స్వయంగా పాల్గొనేందుకు తెలంగాణ నుంచి వేలాదిగా తరలివచ్చిన పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు, ఉత్తరాది నుంచి వచ్చిన వందలాది రైతు సంఘాల నేతలు, ప్రముఖులతో సీఎం కేసిఆర్ అధికారిక నివాసం,




తుగ్లక్ రోడ్ పరిసర ప్రాంతాలు జన సందోహంతో కిక్కిరిసిపోయాయి. ఢిల్లీలో ఉన్న సీఎం కేసీఆర్ తనను కలిసి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి అభిమాని, కార్యకర్తను పేరు పేరునా పలకరించి వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ క్రమంలో పలువురు కేసీఆర్‌తో ఫొటోలు దిగేందుకు పోటీలు పడ్డారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా జాతీయ పార్టీగా అవతరించిన చారిత్రక ఘట్టం నేపథ్యంలో, తమ అభిమాన నేతను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఫోటో దిగి, తమ ఢిల్లి జ్ఞాపకాలను పదిలంగా దాచుకుని నూతనోత్సాచహంతో అభిమానులు తిరుగు ప్రయాణమయ్యారు.

### పలువురి పూజలు... మొక్కులు..

భారత రాష్ట్ర సమితిగా ఎన్నికల సంఘం గుర్తించిన అనంతరం మొదటిసారిగా ఢిల్లి పర్యటనలో పార్టీ కార్యాలయం ప్రారంభించిన సీఎం కేసీఆర్‌కు కలకత్తా కాళీమాత అనుగ్రహం ఆశీస్సులు ఉండాలని, దేశ రాజకీయాలలో ఆయన చక్రం తిప్పాలని, తెలంగాణ రాష్ట్ర తరహాలో దేశం మొత్తం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకాలు అందాలని పలువురు ప్రార్ధనలు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఢిల్లి వీధుల్లో నినదించారు.

(మిగతా 2లో..)

# అగ్ని-5 అణ్వస్త్ర క్షిపణి పరీక్ష విజయవంతం

నెల్లూరు: అణ్వస్త్రాలను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన అగ్ని-5 క్షిపణిని భారత్ గురువారం రాత్రి విజయవంతంగా పరీక్షించింది. గరిష్ఠంగా 5000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా కచ్చితత్వంతో ఛేదించగలగడం దీని ప్రత్యేకత. మునుపటి కంటే అగ్ని-5 క్షిపణి బరువును తగ్గించామని భారత రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. అవసరమైతే అగ్ని-5 క్షిపణి లక్ష్యాల పరిధిని మరింత విస్తరించే అవకాశం కూడా ఉంటుందని ప్రయోగ పరీక్షల్లో తేలిందని వెల్లడించాయి. డిసెంబరు 9న సరిహద్దుల్లో భారత్, చైనా సైన్యాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న నేపథ్యంలో భారత్ అగ్ని-5 క్షిపణితో ట్రయల్స్ నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ క్షిపణి చైనా రాజధాని బీజింగ్ తో పాటు ఆ దేశంలోని అన్ని ప్రధాన నగరాలను చేరుకోగలదు. త్వరలోనే ఈ క్షిపణిని భారత సైన్యానికి చెందిన వ్యూహాత్మక సైనిక కమాండ్‌కు అప్పగించనున్నారు. వాస్తవానికి అగ్ని-5 క్షిపణిని తొలిసారిగా 2012 సంవత్సరంలో పరీక్షించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు దీన్ని మొత్తం తొమ్మిదిసార్లు టెస్ట్ చేయడం గమనార్హం.




# ఫలించిన అధికారుల కృషి

## సురక్షితంగా బయటపడిన రాజు



కామారెడ్డి: కామారెడ్డి జిల్లాల్లో వేటకు వెళ్లి బండరాళ్ల మధ్య తలకిందులుగా ఇరుక్కునినరకయాతన అనుభవించినషాడ రాజు మృత్యువును జయించాడు. పోలీసు, అటవీ, రెవెన్యూ, అగ్నిమాపక, వైద్యఆరోగ్యశాఖల అధికారులు తీవ్రంగా శ్రమించి అతడిని రక్షించారు. సుమారు 42 గంటల తర్వాత అధికారుల కృషి ఫలించడంతో రాజును సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. శరీరంపై గాయాలు కావడంతో అతడిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. తొలుత రాజును రక్షించేందుకు అతడి స్నేహితుడు అశోక్ యత్నించారు. బండరాళ్ల వద్దకు వెళ్లి అతడిలో మనోధైర్యం నింపే ప్రయత్నాలు చేశారు. అశోక్ ద్వారా అధికారులు రాజుకుద్రవ పదార్థాలను అందించారు. మంగళవారం సాయంత్రం రాజు ఇరుక్కుపోగా.. బుధవారం నుంచి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం రెండు జేసీబీలు, ఇతర యంత్రాల సాయంతో బండరాళ్లను తొలగించారు. జిల్లా అదనపు ఎస్పీ అన్యోన్య, ఇన్‌ఛార్జి తహసీల్దార్ సాయిలు ఎప్పటికప్పుడు సహాయక చర్యలను పర్యవేక్షించారు. రాజును క్షేమంగా బయటకు తీయడంతో కుటుంబసభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేసి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. (మిగతా 2లో..)

# కరీంనగర్ అడ్డా.. బీజేపీ గడ్డ..: బండి సంజయ్

## బీజేపీకి అధికారం.. కేసీఆర్ కు విశ్రాంతి అవసరం.. జేపీ నడ్డా..



కరీంనగర్: కరీంనగర్ అడ్డా.. బీజేపీ గడ్డా అని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం పనిచేస్తానన్నారు. ధర్మం కోసం యుద్ధం చేస్తానన్నారు. తనకు డిపాజిట్ రాదని హేళన చేశారని, కరీంనగర్ నుంచి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిచానన్నారు. రాక్షస పాలన, కుటుంబ పాలన అంతమొందిస్తామన్నారు. కమలం జెండా వికసించేలా పనిచేయాలని మోడీ చెప్పారన్నారు. కరీంనగర్ గడ్డ మీద గాండ్రిస్తే కొందరికి వణుకు పుట్టాలన్నారు.

**బీజేపీకి అధికారం.. కేసీఆర్ కు విశ్రాంతి అవసరం.. జేపీ నడ్డా..**

బీజేపీకి అధికారం.. కేసీఆర్ కు విశ్రాంతి అవసరమని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. కరీంనగర్ లో నిర్వహించిన బహిరంగ సభలో జేపీ నడ్డా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంపై కేసీఆర్ కు నమ్మకం లేదా అని ప్రశ్నించారు. మోడీ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందన్నారు. కేసీఆర్ సర్కారు మాత్రం అవినీతిలో మునిగి తేలుతోందన్నారు. కేంద్ర కేబినెట్ లో బీసీ, ఎస్సీలకు న్యాయం చేశామన్నారు. తెలంగాణలో కేంద్ర నిధులతో 5వేల కిలోమీటర్ల రోడ్లు వేశామన్నారు. ఒకప్పుడు ధనిక రాష్ట్రమైన తెలంగాణ ఇప్పుడు అప్పులపాలైందన్నారు. కేసీఆర్ తీరు ఉట్టికి ఎగరలేనమ్మ.. స్వర్గానికి ఎగిరినట్లుగా ఉందన్నారు.

# పాల్వంచలో భూకంపం..

## ఇళ్లను వదిలి బయటికి పరుగులు తీసిన జనం

పాల్వంచలో భూకంపం వచ్చింది. ఈ ఘటనలో భూమి కంపించడంతో పాటు శబ్దాలు కూడా వచ్చాయి. దాంతో ప్రజలు ఇళ్లను వదిలి బయటికి పరుగులు తీశారు.. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో చోటు చేసుకుంది. ఈ ప్రకంపనలో ఇంట్లోని వస్తువులు కూడా కిందపడిపోయినట్టు స్థానికులు వెల్లడించారు. నేటి మధ్యాహ్నం 2.13 గంటల సమయంలో ఒక్కసారిగా భూకంపం రావడంతో పాల్వంచలో భయాందోళనకర పరిస్థితి నెలకొంది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్ర 3.2గా నమోదైనట్టు అధికారులు వెల్లడించారు.

# జోగులాంబ ఆలయానికి అంతర్జాతీయ అవార్డు

జోగులాంబ గద్వాల : అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవ శక్తిపీఠమైన అలంపురం జోగులాంబ అమ్మవారి ఆలయానికి అంతర్జాతీయ స్థాయిలో అవార్డు దక్కింది. ఈ మేరకు గురువారం జోగులాంబ దేవస్థానం నుండి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,ఈవో పురేందర్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకుడు ఆనంద్ శర్మ, వేద పండితులు వంకాయల శ్యాం కుమార్ శర్మ ఈ అవార్డును అందుకున్నారు. హిందూస్థాన్ గగన్ గౌరవ్ జ్యోతిర్లింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగుళూరులో శక్తిపీఠ సమాగం నిర్వహించారు. కాగా సంస్థ యొక్క కార్యవర్గం సాంస్కృతిక రంగంలో సమాజానికి విశేష సేవలందిస్తున్న శక్తిపీఠాలకు ప్రదానం చేశారు. శ్రీ జోగులాంబ ఆలయాన్ని ప్రతిష్టాత్మక హిందూస్థాన్ గగన్ గౌరవ్ ఇంటర్నేషనల్ అవార్డు- 2022 దక్కడంపై తెలంగాణ రాష్ట్రంలోని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. కోవిడ్ పరిస్థితులలో సైతం తుంగభద్ర పుష్కరాలను విజయవంతం చేసినట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేసి, దర్శనాలు కల్పించామని తెలిపారు.




# శాంతి భద్రతల మెరుగునకు అన్ని చర్యలు : డీజీపీ మహేందర్‌రెడ్డి



ములుగు : రాష్ట్రంలో శాంతి భద్రతల మెరుగునకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి అన్నారు. ముఖ్యంగా మావోయిస్టుల కార్యకలాపాలు మళ్లీ మొదలవకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ములుగు జిల్లా వెంకటాపురం (నూగురు) మండల కేంద్రానికి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతమైన అలుబాక బేస్ క్యాంపును ఆయన సందర్శించారు. అక్కడ పోలీస్ అధికారులతో శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడుతూ పక్క రాష్ట్రాల నుంచి మావోయిస్టులు చొరబడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ తోనే రాష్ట్రంలో అభివృద్ధిజరుగుతుందన్నారు. నేర నివారణ లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ పనిచేస్తుందని అన్నారు. శాంతి భద్రతలు మెరుగ్గా ఉంటే రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు వస్తాయని దీని ద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. దీని ద్వారా రాష్ట్ర సంపద పెరిగి ప్రజల జీవన స్థితి గతులు పెరుగుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీస్‌శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, కావలసిన వనరులు సమీకరిస్తున్నారని వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడల వల్లే సమస్యలు : మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్:రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడలే పార్టీలోని అన్ని సమస్యలకూ కారణమని ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. పీసీసీ చీఫ్ సమన్వయంతో పనిచేస్తే సమస్యలు ఎందుకు వస్తాయన్నారు. సీనియర్లు అసంతృప్తితో ఎందుకున్నారో తెలుసుకోవాల్సిన బాధ్యత పీసీసీ అధ్యక్షుడిదేనని..రేవంత్ మెట్టు దిగి అందరితో కలిసి పోవాలని చెప్పారు. కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు తోటి కోడళ్ల పంచాయితీ అని రేవంత్ అనడం సరికాదన్నారు.



## కేసుల దర్యాప్తులో నాణ్యత పాటించాలి



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్15 (ప్రజాపాలన,ప్రతినిది) : జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్ లో ఉన్న కేసులలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషను పెంపొందించి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నెలవారీ నీరసమీక్ష నిర్వహించి ఓల్డ్ యు ఐ గ్రీవ్ కేసులు,ఎస్సీ ఎస్టీ కేసులు, కాంటెస్టెడ్ కేసులపై రివ్యూ నిర్వహించారు. పెండింగ్ కేసులలో గ్రీవ్, నాన్ గ్రీవ్ కేసుల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులు సత్వర పరిష్కారానికి పోలీసులు న్యాయవాదులతో సమన్యాయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి పట్టణ గ్రామాలలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విసిఓలు పోలీస్ అధికారులు సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా స్థాయి వార్షిక ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ దామెర సుధాకర్, కు ఫంక్షన్ వర్టికల్స్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి జిల్లాఎస్పీ క్యాష్ రివార్డ్స్ అందించి అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ అచ్చేశ్వర్ రావు, అదనపు ఎస్పీ (ఏ ఆర్) భీమ్రావు, డీఎస్పీలు శ్రీనివాస్, కరుణాకర్, సీఐలు, ఎస్సైలు, ఐటీ కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలి: పి.సి.సి.ఎఫ్, నోడల్ అధికారి మోహన్ చంద్ర పర్దేయన్



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 15, ప్రజా పాలన :అటవీ మళ్ళింపు సంబంధిత కార్యకలాపాల అమలు ప్రతిపాదనలను సమర్పించే సమయంలో నూతన నియమాలు, ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని పి.సి.సి.ఎఫ్, నోడల్ అధికారి మోహన్ చంద్ర పర్దేయన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా అటవీ అధికారులు, వివిధ సంబంధిత శాఖల అధికారులతో అటవీ మళ్ళింపు ప్రతిపాదనల ప్రక్రియ పురోగతి, రోడ్లు-భవనాలు, జాతీయ రహదారుల శాఖ, ఎం.ఐ.ఆర్.టి.హెచ్. రోడ్లు, పంచాయతీరాజ్, ఎల్.డబ్ల్యు. ఈ., సింగరేణి సంస్థల సంబంధిత 12 కేసులతో పాటు ఆప్టికల్ ఫైబర్ కేసులకు సంబంధించి 180 కంటే ఎక్కువ ప్రతిపాదనలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పి.సి.సి.ఎఫ్, నోడల్ అధికారి మాట్లాడుతూ అటవీ పరిరక్షణ నియమాలలో మార్పులు చేయబడ్డాయని, మొదటి దశ క్లియరెన్స్, వివిధ ఏజెన్సీలు ఉల్లంఘనలను కలిగిన ప్రతిపాదనల ప్రాసెసింగ్ చెల్లుబాటుకు సంబంధించినవని, ఇందు వలన వివిధ శాఖలు, అటవీ శాఖల మధ్య సమన్వయ ప్రయత్నాలతో ప్రాధాన్యత ప్రాతిపదికన ప్రతిపాదనలు రూపొందించడం అవసరమని, ఈ క్రమంలో నూతన నియమాలు, మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాళేశ్వరం సి.సి.ఎఫ్. వినోద్కుమార్, భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి జిల్లా అటవీ అధికారులు లావణ్య, కిష్టాగౌడ్, శివయ్య, ట్రాన్స్ కో ఈ. ఈ. రఘునందన్, మంచిర్యాల, చెన్నూర్ అటవీ డివిజనల్ అధికారులు సాహు, రమేష్, మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్ శేషరావు, మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ జ్ఞానకుమార్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్15 (ప్రజాపాలన,ప్రతినిధి) :ఇంటర్మీడియట్ విద్యలో ఆసిఫాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంచే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయి,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీధర్ సుమన్ తో కలిసి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యలో మన జిల్లా 2వ స్థానంలో నిలిచిందని, ఇదే స్ఫూర్తితో మరింత కృషిచేసి ప్రథమ స్థానంలో సాధించే విధంగా అధ్యాపకులు దృష్టి సారించాలని తెలిపారు. నాణ్యమైన విద్య బోధిస్తూ వారి పఠన సామర్థ్యం పెరిగే విధంగా కృషి చేయాలని తెలిపారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ప్రణాళికాబద్ధంగా సిలబస్ పూర్తి చేయడంతో పాటు రివిజన్ చేయించి ఉత్తమమైన ఫలితాలు సాధించే దిశగా దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణ అలవాటు చేసి సత్ప్రవర్తన తీసుకురావాలని తెలిపారు. స్టడీ అవర్స్ నిర్వహించాలని, విద్యార్థులు 100 శాతం హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటర్ పూర్తి అయిన తర్వాత ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్న రంగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఎస్సీ, ఎస్టి, విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి కళాశాలలకు వచ్చే వారిని ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థికి జాతీయస్థాయి కాంస్య పతకం



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 15 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.వంశీవర్ధన్ జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలలో కాంస్య పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ గురువారం తెలిపారు. ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు కర్ణాటక లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియం (చిక్కరంగుల) లో జరిగిన జాతీయ స్థాయి నెట్ బాల్ చాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జుట్టుకు ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ వర్ధన్ ను ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు బి.తిరుపతి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ప్రేమ్ కుమార్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## అన్ని దానాల కంటే అన్నదానం మిన్న



మధిర రూరల్ డిసెంబర్ 15 (ప్రజా పాలన ప్రతినిధి) అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని ఆయుష్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల రాంబాబు హేమలత దంపతులు అన్నారు. గురువారం స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద కందుల మల్లమ్మ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కందుల రాంబాబు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చే విధంగా ప్రతి గురువారం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆడంబరాలకు మితిమీరి ఖర్చులు చేయకుండా పేదల ఆకలి తీర్చే విధంగా అన్నదానాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దాతలు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు70వ వర్ధంతి



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 15 (ప్రజాపాలన, ప్రతినిధి) : పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి ని వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌక్ లో "పొట్టి శ్రీరాములు విగ్రహానికి" పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఉమ్మడి రాష్ట్రం ఏర్పాటులో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ వాసవి క్లబ్,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా ప్రమోద్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జైంట్ సెక్రెటరీ ఎక్కిరాల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు కొడిపాక రవీందర్, ఆర్య వైశ్యులు చెట్ల ప్రశాంత్, గుండా నాగేశ్వర్,గోగుల శ్రీనివాస్,పాత విశాల్, సభ్యులు పాల్గొన్నారు.

# పోటెత్తిన అభిమానం..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ తరహాలోనే దేశం మొత్తానికి అద్భుతమైన సుపరిపాలన అందించాలని కాంక్షిస్తూ గురువారంనాడు తిరుమల తిరుపతి దేవస్థానం తెలంగాణ ప్రభుత్వ మాజీ అనుసంధాన అధికారి దొంత రమేష్, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశినీ స్వప్నకోటిల ఆధ్వర్యంలో కలకత్తా కాళీకా మాతకు ప్రత్యేక పూజలు చేశారు.

**నాంపల్లి యూసిఫియన్ దర్గాలో చాదర్ సమర్పణ, ప్రత్యేక ప్రార్థనలు..**

సీఎం కేసీఆర్ నాయకత్వంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయమని గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పు లక్ష్యంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీతో ముందుకు వెళ్తున్నారని మాజీ డిప్యూటీ మేయర్, బోరాబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు శుభసందర్భంగా నాంపల్లిలోని యూసిఫియన్ దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వచహంచారు. ఈ సందర్భంగా బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గ నాయకత్వంలో లౌకికత్వానికి తెలంగాణ ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు.

**హైదరాబాద్ నుండి ఢిల్లీ వెళ్లిన బీఆర్ఎస్ ప్రయాణికులకు షాక్..**

ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు విమాన చార్జీలు భారీగా పెరిగాయి. ఆకస్మాత్తుగా పెరిగిన ఫ్లైట్ టికెట్స్ చార్జెస్‌తో బీఆర్ఎస్ అభిమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదంతా బి.ఆర్ ఎస్ ఎఫెక్ట్ అని జాతీయ స్థాయిలో చర్చ జరిగింది. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఓపెనింగ్‌కి వేలాదిగా హైదరాబాద్‌నుంచి కార్యకర్తలు తరలి వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే రిటర్న్ ఫ్లైట్ టికెట్ నాలుగింతలు కావడంతో దిక్కులేక కొందరు అక్కడే స్టే చేసినట్లు సమాచారం.

## బోధన్ శ్రీకాంత్ ది హత్యా ? ఆత్మ హత్యా ?

నిజామాడాద్, డిసెంబర్ 15, :నిజామాబాద్ జిల్లా బోధన్ లో శ్రీకాంత్ అనే యువకుడి మృతి వివాదం రేపుతోంది. మూడు నెలల కిందట అదృశ్యమైన బోధన్ కు చెందిన శ్రీకాంత్ అనే యువకుడు శవమై కనిపించాడు. ప్రేమ వ్యవహారమే యువకుడు శ్రీకాంత్ ప్రాణాల్ని తీసినట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ఓ అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. వీరి ప్రేమ విషయం అమ్మాయి ఇంట్లో తెలిసింది. యువతి బంధువులు ప్రియుడు శ్రీకాంత్ ను బెదిరించినట్లు అతడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ క్రమంలో 3 నెలల కిందట యువకుడు శ్రీకాంత్ అదృశ్యమయ్యాడు. ఎక్కడ వెతికినా శ్రీకాంత్ జాడ మాత్రం దొరకలేదు. చివరికి చెరువు గట్టున అస్తిపంజరంగా కనిపించారు. సెప్టెంబర్ 22 న శ్రీకాంత్ అతని ప్రియురాలితో చాటింగ్ చేశారు. అలాగే అక్టోబర్ 10 వరకు కూడా వీరిద్దరూ చాటింగ్ లో ఉన్నట్లు సెల్ ఫోన్ ఆధారాలు ఉన్నాయి. అంటే అప్పటి వరకు శ్రీకాంత్ ఎక్కడ ఉన్నాడు...? 23వ తేదీ నుంచి చనిపోయినట్లు ట్రెస్ అయిన తేదీ వరకు ఎక్కడ ఉన్నాడు... సెప్టెంబర్ 21న కొందరు శ్రీకాంత్ ఇంటికి వెళ్లి కొందరు చంపేస్తామని బెదిరించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. శ్రీకాంత్ చదువుకునే కాలేజీకి సైతం వెళ్లి అతన్ని కూడా బెదిరించారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అక్టోబర్ 10 వరకు ప్రేమికురాలితో శ్రీకాంత్ చాటింగ్ చేశారు. ఆ తర్వాత ఏం జరిగిందన్నది ట్విస్ట్..!సెప్టెంబర్ 24 న పోలీసు స్టేషన్ లో శ్రీకాంత్ మిస్సయ్యాడంటూ అతని బంధువులు ఫిర్యాదు చేశారు. అక్టోబర్ 10 వరకు చాటింగ్ ప్రకారం చూస్తే శ్రీకాంత్ బతికి ఉన్నాడని అర్థం. మరి సెప్టెంబర్ 24 న శ్రీకాంత్ బంధువులు ఫిర్యాదు చేసినపుడు పోలీసులు ఏం చేశారు అన్న ప్రశ్న వస్తోంది. శ్రీకాంత్ తో అతని ప్రియురాలు చేసిన చేసిన చాటింగ్ లో ఇంట్లో మన విషయం తెలిసింది. అమ్మ చూసింది. మన పెళ్లికి ఒప్పుకున్నారంటూ చాటింగ్ ఉంది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ వాళ్ళ ఇంటికి వెళ్లి ఉంటాడా.... ఒక వేళ వెళ్తే అమ్మాయి బంధువులు అతన్ని ఏమైనా చేశారా ఇలాంటి అనుమానాలు మృతుడి బంధువుల్లో వ్యక్తం కావటం కామన్. మృతుడు శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకునే అవకాశాలు లేవనేది కూడా చెప్పవచ్చు. శ్రీకాంత్ మృతి చెందిన ప్రాంతంలో పోలీసులు ఆధారాలు సేకరించారు. దర్యాప్తు ముమ్మరం చేస్తున్నారు. ఫోరెన్సిక్ రిపోర్ట్ వస్తేనే ఈ మిస్టరీకి తెర పడే అవకాశం ఉంది. మరోవైపు శ్రీకాంత్ నిజంగా ఆత్మహత్యే చేసుకున్నాడని అనుకున్నా ఆ ప్రాంతంలో భిన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పసుపువాగు గట్టున ఉన్న చింతచెట్టు వేరుకు బెల్టు వేలాడుతుండటం, అస్తిపంజరంగా మారి శరీర భాగాలు విడిపోయి ఉండటం. పది అడుగుల ఎత్తులో చెట్టు వేరు వద్దకు వెళ్లి ఉరివేసుకునే అవకాశం ఏమాత్రం లేదు. బెల్టును ఒక వైపు చెట్టు కొమ్మకు మరో వైపు మెడకు చుట్టుకునే వీలుండదు. కుళ్లిపోయిన శవం దుర్వాసన సమీప రైతులు, గీత కార్మికులు గుర్తించకపోవడం. సెప్టెంబరులో వాగు ప్రవాహాన్ని తట్టుకొని చెప్పులు అలాగే ఉండటం. పుస్తకాలు చెల్లాచెదురుగా పడి ఉండటం, వాటికి మట్టి మరకలు కూడా లేకపోవడం ఇలా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడు శ్రీకాంత్ కుటుంబ సభ్యుల్లోనూ.... ఇదే ఆందోళన నెలకొంది.

## అర్హులైన పేదలకు రెండు పడక గదుల ఇండ్లు: జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 15, ప్రజాపాలన : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల పథకంలో అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో జరుగుతున్న రెండు పడక గదుల ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల పథకంలో లబ్దిదారుల ఎంపిక ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా లాటరీ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో 846 ఇండ్లు, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో 650 ఇండ్లు లక్ష్యం కాగా 330 ఇండ్లను జనవరి 15, 2023 నాటికి పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, విద్యుత్, త్రాగునీరు ఇతరత్రా మౌళిక సదుపాయాల పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోడ్లు-భవనాల శాఖ ఈ. ఈ. రాము, తహశిల్దార్ రాజేశ్వర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి,యువజన,పోరు యాత్రను విజయవంతం చేయండి

**బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రుప్నర్ రమేష్**

**పోరు యాత్ర పోస్టర్లు విడుదల**



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 15 (ప్రజాపాలన,ప్రతినిధి) : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేడు శుక్రవారం16న జిల్లా కేంద్రంలో జరగనున్న బీసీ విద్యార్థి,యువజన,పోరు యాత్రను విజయవంతం చేయాలని, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రమేష్ అన్నారు. గురువారం పోరు యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆరే సంక్షేమ భవనం లో పత్రికా సమావేశంలో విడుదల చేశారు.సందర్భంగా రూప్నర్ రమేష్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ సారాధ్యంలో ఈ నెల 2 నుండి జనవరి 8వరకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి, యువజన పోరు యాత్ర కొనసాగుతుందని, రాష్ట్రంలో బీసీ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని, పక్కా భవనాలు నిర్మించాలని, ఫీజు రియంబర్స్మెంట్,బీసీ రిజర్వేషన్లు పెంచాలని, బీసీ గురుకులాలకు పక్క భవనాలను నిర్మించాలని, తదితర డిమాండ్లతో విద్యార్థి యువజన పోరు యాత్ర జరుగుతుందన్నారు.ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం నాయకులు,జాతీయ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన అధికారుల కృషి

(మొదటి పేజీ తరువాయి)

**వేటకు వెళ్లినందున తొలుత సమాచారం ఇవ్వకుండా..**

రామారెడ్డి మండలం రెడ్డిపేటకు చెందిన షాడ రాజు మంగళవారం సాయంత్రం మిత్రుడు మహేశ్‌తో కలిసి ఘన్‌పూర్ శివారు అడవిలో వేటకు వెళ్లాడు. రాళ్లపై నుంచి వెళ్తుండగా సెల్‌ఫోన్ పడిపోయింది. దాన్ని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తూ తలకిందులుగా రాళ్ల మధ్యలోకి జారి ఇరుక్కుపోయాడు. వెంట వచ్చిన మిత్రుడు బయటకు తీసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కాళ్లు, ఒక చేయి మాత్రమే బయటకు కనిపించాయి. వేటకు వెళ్లిన కారణంగా అధికారులకు సమాచారం ఇవ్వకుండా కుటుంబసభ్యులు, మిత్రులు బుధవారం మధ్యాహ్నం వరకు బయటకు తీసేందుకు శ్రమించారు. వీలుకాదని తెలియడంతో పోలీసులకు సమాచారం అందించారు. రాజును బయటకు తీసేందుకు ఏఎస్పీ అన్యోన్య ఆధ్వర్యంలో యంత్రాలతో బుధవారం రాత్రి కూడా ప్రయత్నాలు కొనసాగించారు. అతడికి ధైర్యం చెబుతూ.. నీళ్లు, ఓఆర్ఎస్ తాగించేందుకు ప్రయత్నించారు. రాజుకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

## రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడల వల్లే సమస్యలు : మహేశ్వర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పదవులు శాశ్వతం కాదని..ఎంత గొప్ప నాయకుడు అయినా..ఏదో ఒక రోజు మాజీ కావాల్సిందేనని మహేశ్వర్ రెడ్డి అన్నారు. బలాబలాలు చూపెట్టుకునే సమయం కాదని..బలప్రదర్శన చేయాల్సింది ఎన్నికల్లోనని చెప్పారు. కమిటీల్లో తమ మనుషులు ఎక్కువ మంది ఉన్నారని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. త్వరలోనే ఢిల్లీ వెళ్లి అధిష్టానానికి తమ భాధలు విన్నవించుకుంటామన్నారు. ఉమ్మడి ఏపీలో కూడా ఇంతమంది జనరల్ సెక్రటరీలు లేరని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రతీసారి కోవర్టుల చర్చ ఎందుకు వస్తుందని పార్టీలో చర్చ జరగాలన్నారు. పార్టీలో ఆత్మాభిమానికి మించింది ఏదీలేదని..ప్రతి నేత కోరుకునేది ఆత్మగౌరవమేనని చెప్పారు. ప్రత్యర్థులపై ఎందుకు పోరాడలేకపోతున్నామో విశ్లేషించుకోవాలన్నారు. టీఆర్ఎస్, బీజేపీలకు గట్టి ఫైట్ ఇచ్చి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## అనితకు ఎమ్మెల్సీ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి పరామర్శ



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి బషీరాబాద్ తాండ కు చెందిన అనిత పక్షవాతం వచ్చి హైదరాబాద్ నుండి నగరంలోని నిమ్స్ హాస్పటల్ చికిత్స పొందుండంగా ఎమ్మెల్సీ డాక్టర్ పి మహేందర్ రెడ్డి పరామర్శించారు. గురువారం రోజు ఆయన సందర్శించి అనితను పరామర్శించారు. ఆధారపడకుండా నని ప్రభుత్వం అన్ని విధాలతో సాయం అందిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ వార్డు మెంబర్ దన్నుతదితరులు పాల్గొన్నారు. వైద్యం నిర్లక్ష్యం చేయకుడాదని అన్నారు.

## 21న ఖమ్మంలో జరిగే చంద్రబాబు సభను విజయవంతం చేయాలి: టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



మధిర డిసెంబర్ 15 (ప్రజాపాలన ప్రతినిధి) ఖమ్మం పట్టణంలో ఈ నెల 21న జరగనున్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సభను విజయవంతం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కోరారు. ఖమ్మం పట్టణంలో నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని కోరుతూ ఏర్పాటుచేసిన ప్రచార రథాలను గురువారం పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బలం ఉన్న నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందన్నారు. టిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని ఆయన తెలిపారు. ఈనెల 21వ తేదీన ఖమ్మం జిల్లాలో నారా చంద్రబాబు నాయుడు పర్యటిస్తున్నారని ఆయన తెలిపారు. 21వ తేదీన ఖమ్మంలో జరిగే చంద్రబాబు బహిరంగ సభకు మధిర నియోజక వర్గం నుండి టిడిపి శ్రేణులు భారీ స్థాయిలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనుమోలు సతీష్ పాల్గొన్నారు.

## కన్నాల గ్రామపంచాయతీలో సర్వేనెంబర్ 60 లోని భూమి వివరాలు తెలపండి: యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచంపల్లి హరీష్



బెల్లంపల్లి డిసెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి: గత కొద్ది నెలలుగా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో వివిధ సర్వే నంబర్ లలో ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని పలు ఫిర్యాదులు అందుతుండగా, రాత్రికి రాత్రి కన్నాల గ్రామపంచాయతీ సర్వే నంబర్ 60 లోని భూమిని పలువురు కబ్జా చేస్తున్నారని ఆరోపణలు వస్తుండడంతో వాటి వివరాలను తెలిపాలని, బెల్లంపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచంపల్లి హరీష్ స్థానిక మండల రెవెన్యూ అధికారికి సమాచార హక్కు లో భాగంగా సమాచారం ఇవ్వాల్సిందిగా గురువారం విజ్ఞప్తి చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కన్నాల గ్రామంలోని సర్వే నెంబర్ 60 లో ఉన్న భూమి ప్రభుత్వానిదా, లేక ప్రైవేటు వ్యక్తులదా తెలపాలని, ఆ భూమిలో 1982 నుండి 22 డిసెంబర్ వరకు పహానితో కూడిన సమాచారం ఇవ్వాలని, ఆ భూమిని ఎవరైనా వ్యక్తులకు ప్రభుత్వం ద్వారా కేటాయించినట్లయితే, ఏ పద్ధతిలో కేటాయించారు, వారి పేర్లతో కూడిన సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## యూనివర్సిటీలో సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన సర్పంచ్



తల్లాడ, డిసెంబర్ 15 (ప్రజా పాలన న్యూస్) : మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన గుర్రాల నర్సిరెడ్డి కుమారుడు సాయిరామకేశవరెడ్డి చదువులో ఉ న్న స్థాయి లక్ష్యంగా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఒకటో తరగతి ఏడవ తరగతి వరకు తెలంగాణ గ్రామర్ స్కూల్లో చదివి తర్వాత కల్లూరు లో గల ప్రతిభ విద్యాలయంలో పదవ తరగతి పూర్తి చేసి అగ్రిసెట్ రాసి మధిర లో గల అగ్రికల్చర్ డిప్లమా లో సీటు సంపాదించి అది పూర్తయిన తర్వాత ఉన్నత చదువుకై హైదరాబాద్ జయశంకర్ వ్యవసాయ శాఖ యూనివర్సిటీ లో సీటు రావడం జరిగింది. ఇలా ఉన్నత స్థాయికి ఎదుగుతున్న సాయి రామ కేశవ రెడ్డిని గ్రామ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి ప్రత్యేకంగా అభినందించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. పలువురు గ్రామస్తులు కూడా అభినందించారు.

## ప్రమాదాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్15 (ప్రజాపాలన,ప్రతినిధి) : అగ్ని ప్రమాదాలు, వరదలు, రైస్ మిల్లులు, పత్తి జిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలలో సంభవించే ప్రమాదాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ప్రాణ రక్షణకు సమయస్ఫూర్తితో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఇన్చార్జి జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వర్ తో కలిసి ప్రమాదాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు, వర్షాకాలంలో వరదలు, రసాయనిక ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు సమయస్ఫూర్తితో వ్యవహరించాలని తెలిపారు. ఇందు కొరకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తున్న ఎన్.డి.ఆర్.ఎఫ్. సంస్థ ద్వారా ప్రబాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లాలో కార్యచరణ రూపొందించడం జరిగిందని, పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో"మౌన్ టెల్ కార్యక్రమం" నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రసాయనిక ప్రమాద సమయంలో ఫేస్ మాస్ ధరించి నిర్విషికరణ కిట్, మందులు, అత్యవసర సేవల ఆసుపత్రుల నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని,రసాయనిక దాడి జరిగినప్పుడు శరీరాన్ని కప్పుకొని,ముఖం మీద తడి గుడ్డ ఉంచి నెమ్మదిగా శ్వాస తీసుకోవాలని,బహిరంగంగా లభించే ఆహారం, పానీయాలు తీసుకోకూడదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్.డి.ఆర్.ఎఫ్.సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16వ ఉదయం 9.30 కు కాగజ్ నగర్ లోని ఎస్.పి.ఎమ్.మైదానంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మాకు డ్రిల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో పిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్, డి ఆర్ డి ఏ పి డి విద్యా చందన..



వైరా, డిసెంబర్ 15 (ప్రజా పాలన న్యూస్):ఖమ్మం జిల్లా రూరల్ మండలం పోలేపల్లి గ్రామ పంచాయతీ గురువారం రాజీవ్ గృహ కల్ప ,,రాజీవ్ ఈ ఓ గ్రామ సమాఖ్య,, లో 15,00000 లక్షలు,13,00000, 9,00000 లక్షలతో ఉ డాయించిన మహిళా అంటూ కథనాలపై , వివరణ కోరుతూ.. మా సమక్షంలో విచారణ జరిపి డ్వాక్రా మహిళలకు న్యాయం చేయండి అంటూ ,జిల్లా అధికారులకు 31అక్టోబర్ నెలలో ఫిర్యాదు చేసిన ,మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ,, చైర్మన్ శ్రీనివాస్ విధితమే.స్పందించిన డి ఆర్ డీ ఏ జిల్లా అధికారులు ఆరోపణలు ఎదుర్కొంటున్న వి వో అధ్యక్షురాలు, గత సి సి, గ్రామ దీపికా తో డ్వాక్రా గ్రూపునుండి వాడుకున్న పైకము నిర్ధారించి ,పూర్తిగా చెల్లించడం జరిగింది ఈ పైకము మహిళా సమాఖ్య సభ్యులకు అందించి, సమ్మ%శీ%దిత బ్యాంక్ లో జమచేయడం జరిగింది.అనంతరం బాధితురాలు రేణుక పాత్రికేయుల సమక్షంలో మాట్లాడుతూకొందరు లేఖరీలు, అత్యుత్సాహమ్ తో నా పై తప్పుడు కథనాలు లికించి, గ్రూపుల్లో పంపించి, నా ఇంటికి తాళ్లలు వేసి,పిచ్చి రాతలు రాసి, నా పై , నా కుటుంభంపై ,దాడులు చేసి,పోలీస్ తానాలలో కేసులూ పెట్టి, నా ఇంటి తాళ్లలు అప్పగించి ,నా కుటుంబానికీ దూరంచేసి నా పరువు తీశారు.ఈ సంఘటనపై కావాలని చదువు లేని నిరక్ష్యా రాస్యురాలిని అయినా నన్ను ఒక్కదాన్నే కొందరు పాత్రికేయులూ ,ఓ మండల అధికారి ,దొంగగా ముద్ర వేసినారు, వారిపై తగిన శాఖా పరమైన చట్టరమైన చర్యాలు తీసుకోవాలి. అంటూ పాత్రికేయుల సమక్షంలో బోరున విలపించిన వీవో అధ్యక్షురాలు రేణుకా వారి భర్త మల్లేశం.యన్ జి వో శ్రీనివాస్ ఫిర్యాదుతో డ్వాక్రా మహిళలకు, నిందలు ఎదుర్కొంటున్నా బాధితులు రేణుకకు, న్యాయం జరిగింది అంటూ ,జిల్లా కలెక్టర్, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు అధికారులకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు.

## మద్దెల నాయకత్వంలో మధిరలో వైఎస్సార్టిపి బలోపేతం: మధిర నాయకులను అభినందించిన రాష్ట్ర పరిశీలకులు పిట్టా రామిరెడ్డి



మధిర రూరల్ డిసెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధిమధిర నియోజకవర్గంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ బలోపేతం కోసం మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ వైయస్సార్ తెలంగాణ పార్టీ దళిత విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు రిటైర్డు సిఐ డాక్టర్ మద్దెల ప్రసాదరావు నాయకత్వంలో మండల కమిటీల పనితీరు బాగుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఖమ్మం జిల్లా పరిశీలకులు పిట్టా రామిరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం పట్టణంలో ఈనెల 16వ తేదీన జరగబోయే షర్మిల సభ విజయవంతం కోసం గురువారం ఖమ్మంలో మధిర నియోజకవర్గం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టా రాంరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన ఖమ్మంలో జరిగే షర్మిల సభకు మధిర నియోజకవర్గ నుండి భారీ స్థాయిలో కార్యకర్తలను తరలించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అక్రమ అరెస్టుపై పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మధిర నియోజకవర్గంలో కోఆర్డినేటర్ మద్దెల ప్రసాదరావు నాయకత్వంలో మండల కమిటీలు వెంటనే స్పందించి పార్టీ విధానాలను ప్రజలకు వివరించడంలో ఎంతో ముందున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా బూత్ కమిటీలు ఏర్పాటు ఇంటింటికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. మధిర నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న నియోజకవర్గ కోఆర్డినేటర్ మద్దెల ప్రసాదరావుతో పాటు మండల అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాకా వీరారెడ్డి, సామినేని రవి, ఐలూరు ఉమామహేశ్వర రెడ్డి, షేక్ మౌలానా, వేమిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ఉదయాస్తమాన పూజలు



మధిర డిసెంబర్ 15 (ప్రజా పాలన (ప్రతినిధి) మధిర పట్టణంలోని అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో గురువారం జరిగిన ఉ దయాస్తమాన పూజల్లో పెండ్యాల కాశిరావు దంపతులు పాల్గొన్నారు. స్వామివారి 15వ మండల పూజల్లో భాగంగా ఆలయంలో ఈ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు, మాలధారులకు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెండ్యాల కాశీరావు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన అన్నారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రతి ఒక్కరూ అన్నదానాలు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలదారులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి దేవిశెట్టి రంగారావు పుల్లారావు గాంధీ సుబ్బారావు శ్రీనివాసరావు స్వామి స్వామి మైనీడి జగన్మోహన్ రావు స్వామి పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, గాంధీ స్వామి ఎంఆర్సి రావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో రైస్ మిల్ కార్మికుల సమ్మె



బెల్లంపల్లి డిసెంబర్ 15 ప్రజాపాలన ప్రతినిధి: బెల్లంపల్లి డివిజన్ పరిధిలోని రైస్ మిల్లు కార్మికులకు సంవత్సరంపాటుగా పాత రేటు ఇస్తు కార్మికులను మోసం చేస్తున్నారని,కొత్త రేటును పర్సంటేజ్ ప్రకారం అమలుపరచాలని రైస్ మిల్లు కార్మికులు కోరారు. గురువారం వారు మాట్లాడుతూమంచిర్యాలలో 10 శాతం ఇస్తున్నారని మీకు అదే ఇస్తామని బెల్లంపల్లి రైస్ మి ల్లు యాజమానులు మొండి వైఖరి ప్రదర్శిస్తున్నారని, మంచిర్యాలలో ఒక్కో కార్మికునికు 800 రూపాయలు వస్తాయని బెలంపల్లి పరిధిలో కేవలం 350 కి తక్కువగానే వస్తున్నాయని, పర్సంటేజ్ ప్రకారం 20 శాతం రేటు పెంచాలని డిమాండ్ చేస్తున్నా కార్మికులకు కనీసం 15 శాత మైన ఇవ్వాలని కోరారు. మిల్లులో పనిచేసే కార్మికులకు నీటి సౌకర్యం కల్పించాలని ,దుమ్ము,దూలికి ఇబ్బందులకు గురి కాకుండ బెల్లం ఇవ్వాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 వరకు పని సమయం కల్పించాలని, కార్మికులకు అందరికీ ఇన్సూరెన్స్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు, మిల్లు కార్మికుల డిమాండ్ నేర వెర్చే వరకు వరకు సమ్మె కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజన్ రైస్ మిల్లు కార్మికుల అధ్యక్షులు గెల్లి రాజలింగు, ఉపాధ్యక్షులు కెమ్మెట్టి సమ్మయ్య, కొమురయ్య, దుర్గయ్య, ధరణి శంకర్, అల్లం రవి, ఎస్ రవి ,స్వామి, మల్లేష్, లచ్చున్న ,శ్రీనివాస్, దొంగల శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంగం మూడో మహాసభలను జయప్రదం చేయండి: సిపిఎం పార్టీ



బూర్గంపాడు (ప్రజా పాలన.) :తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర. 3వ మహాసభలు డిసెంబర్ 29 30 31న ఖమ్మం పట్టణంలో. జరుగుతున్న మాహాసభలను జయప్రదం చేయాలని .సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూపెద్ద సంఖ్యలో జనాల్ని కదిలించాలని కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు ఒక గ్రామం నుండి ఇంటికో మనిషి ఊరుకో బండి కదిలించాలని ఆయన అన్నారు. 29న జరిగే బహిరంగ సభకు లక్ష మందితో బహిరంగ సభకు ప్రజల్ని కదిలించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన విపరీతమైన భారాలు మోపుతూ సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా కేంద్ర ప్రభుత్వం. నిత్యవసర సరుకులు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతాలు కులాల తోటి ప్రజల్ని లౌకిక విధానం నాశనం చేస్తున్నారని. జాతీయ గ్రామీణ ఉ పాధి హామీ పని నిర్వీర్యం చేస్తుందని పార్లమెంటులో ఉపాధి పనికి బడ్జెట్కేటాయించట్లేదని బిజెపి ప్రభుత్వం దారుణంగా అనుసరిస్తుందని. తెలంగాణ ప్రభుత్వం పోడు చేసుకుంటున్నా పోడు రైతులకి పట్టాలు ఇవ్వాలని సమగ్రంగా సర్వే చేయాలని ఇంకా చేయని వారి కూడా సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని వీటి అన్నిటి పైన. బహిరంగ సభలో ప్రజలకి వివరించబోతున్న వ్యవసాయ కార్మిక సంఘం దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడే విధంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బహిరంగ సభ పెద్ద ఎత్తున జరగబోతుందని ప్రజల పక్షాన పోరాటానికి అనేకమైన సమస్యలు ప్రజల ముందుకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుంది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు రాయల వెంకటేశ్వర్లు, ఎస్.కె అబిదా, గుంటక కృష్ణ, శ్యామల అజయ్ కుమార్, కందుకూరి నాగేశ్వరావు, పాల్గొన్నారు




# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 16, డిసెంబరు 2022


## వాణిజ్య భారతానికి పాఠశాల!

ప్రపంచంలోనే అత్యుత్తమ విద్యాసంస్థగా ఎదిగిన హైదరాబాద్లోని 'ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బి)' ఏర్పాటు వెనుక రెండు దశాబ్దాల క్రితం ఒక నాయకుడి అవిరళ కృషి, అప్పుడు చోటుచేసుకున్న ఆసక్తికరమైన పరిణామాలు ఉన్నాయి. ఆర్థికవ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, పారిశ్రామికరంగానికి సూక్ష్మస్థాయి నైపుణ్యాలలో శిక్షణ పొందిన యువకుల అవసరం ఉన్నదని గుర్తించి 1996లో కొందరు అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు ఆసియాలో ఒక ప్రపంచస్థాయి ప్రత్యేక వ్యాపార కళాశాల ఏర్పాటుకు పూనుకున్నారు. తదనుగుణంగా, ఏడాదిలోపే వార్టన్ స్కూల్, కెల్లాంగ్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్తో కలిసి ఒక అంతర్జాతీయ అకడమిక్ కమిటీ ఏర్పడింది. ఆ తర్వాత లండన్ బిజినెస్ స్కూల్ కూడా బోర్డులో భాగస్వామి అయింది. భారతదేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కళాశాలను తమ రాష్ట్రంలో ప్రారంభించాలని కోరాయి. మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలు వివిధ ప్రతిపాదనలతో పోటీపడ్డాయి. ఈ తరుణంలో, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వేగంగా పావులు కదిపి, బిజినెస్ స్కూల్ ప్రతినిధి బృందాన్ని మెప్పించి, ఒప్పించడంతో అంతవరకూ కనీసం ఆలోచనలో కూడా లేని హైదరాబాద్లో ఆ సంస్థ ఏర్పాటు కావడం, తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను పుణికిపుచ్చుకొనే అవకాశం యువతకు దక్కడం ఒక విశేషమైన పరిణామం. ఇతర రాష్ట్రాలు ఐఎస్బి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న తరుణంలో, బిజినెస్ స్కూల్ ప్రతినిధి బృందాన్ని చంద్రబాబు తన నివాసంలో బ్రేక్ ఫాస్టుకు ఆహ్వానించారు. వారికి స్వాగతం పలకడానికి ఒక మంత్రిని విమానాశ్రయానికి పంపారు. బృందంలోని సభ్యులకు తానే స్వయంగా అల్పాహార విందు వడ్డించారు. ఆ తరువాత, ఒక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా హైదరాబాద్లో క్యాంపస్ ఏర్పాటు ఆవశ్యకతను, ప్రయోజనాలను వారికి విశదీకరించారు. పోటీలో ఉన్న మిగతా రాష్ట్రాలకంటే ఎక్కువ రాయితీలు, సత్వర అనుమతులకు హామీ ఇచ్చారు. అనుకున్న సమయానికి సంస్థను ఆరంభించేట్టు చేసే బాధ్యత తనదన్నారు. అప్పటివరకు ఐఎస్బి ఏర్పాటు జాబితాలో హైదరాబాద్ నగరం లేదనీ, కానీ చంద్రబాబు ప్రభుత్వం దాని విషయంలో చూపిన చొరవ, వసతుల కల్పనలో ప్రదర్శించిన చిత్తశుద్ధితో అక్కడ ఏర్పాటు చేశామని ఆ తరువాత ప్రతినిధి బృందం మీడియా ముందే ప్రకటించింది కూడా. 2001 డిసెంబర్ 2న ఆనాటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి చేతుల మీదుగా హైదరాబాద్లో ఐఎస్బి ఆరంభమైంది. ఈ ఏడాది మే 26న ద్విదశాబ్ది వేడుకల ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ, ఈ సంస్థలో ఇప్పటివరకు 50 వేల మంది నిష్ణాతులైనారనీ, ఆసియాలోని అత్యున్నతస్థాయి బిజినెస్ స్కూల్ ఇదని ప్రశంసించారు. చంద్రబాబు దృష్టిలో పరిపాలన అంటే ప్రజలకు బతుకు దారి చూపడం. తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రగతి కోసం 1998లోనే 20 ఏళ్ళ విజన్ డాక్యుమెంట్ రూపొందించి, అంతర్జాతీయ ఆర్థిక నిపుణుల సాయంతో రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించారు. పారిశ్రామిక వసతులకు సమగ్ర ప్రాధాన్యం ఇవ్వడమే కాక, విద్యారంగంలో సాంకేతిక విద్యకు అగ్రస్థానం ఇచ్చి పారిశ్రామిక అవసరాలకు అవసరమైన కోర్సులతో ఐఎస్బి వంటి సంస్థలను ప్రోత్సహించారు. ఆయన హయాంలో హైదరాబాద్, విశాఖ వంటి నగరాలలో వేలకోట్ల పెట్టుబడులు రావడంతో, ఉపాధి అవకాశాలు వెల్లువెత్తి యువతజీవితాలు దేదీప్యమానమైనాయి. నాలెడ్జ్ ఎకానమీ సృష్టించాలన్న లక్ష్యంతో అమెరికా వీధుల్లో 14 రోజులు ఫైళ్లు చేతపట్టుకొని తిరిగి నిర్మించిన ఒక మహాసౌధం కారణంగా హైదరాబాద్ నేడు సాఫ్ట్వేర్ రంగానికే తలమానికమైంది. హైటెక్ సిటీ నిర్మాణంతో సైబరాబాద్ అనే ఒక శివారు నగరం ఏర్పడింది. ప్రణాళికా సంఘం మాజీ అధ్యక్షులు మాంటెక్ సింగ్ అహ్లువాలియా ఈ మధ్య మాట్లాడుతూ 'హైదరాబాద్లో ఐటీ రంగంలో ఉద్యోగాలు చేస్తున్న వారంతా చంద్రబాబుకు ధన్యవాదాలు చెప్పాలి' అన్నారు. హైదరాబాద్ నగరాన్ని విశాలమైన రోడ్లతో, ఫ్లైఓవర్లతో, పారిశ్రామిక పార్కులతో, ప్రపంచస్థాయి విద్యాసంస్థలతో, అంతర్జాతీయ టూరిజం స్పాట్లతో తీర్చిదిద్దారాయన. విద్య, వైద్య రంగాలకు హైదరాబాద్ను రాజధాని చేశారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కన్స్ట్రక్షన్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, నల్సార్ యూనివర్సిటీ, పోచారం ఐటీ హబ్ ఏర్పడ్డాయి. మెట్రోకి, అవుటర్ రింగ్ రోడ్డుకు అంకురార్పణ జరిగింది. అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చింది. మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్ఎస్బిసి, డెల్, ఒరాకిల్ వంటి సంస్థలు వచ్చాయి. దేశంలోని నాలుగు మెట్రో నగరాలను మించి భాగ్యనగరం అంతర్జాతీయ నగరంగా నిలబడటానికి చంద్రబాబే కారణం. హైటెక్ సిటీ, హైటెక్స్ కన్వెన్షన్ వంటి ప్రగతిపాదులతో పాటు, శిల్పారామం వంటి ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఆవిర్భవించాయి. ఐటి అభివృద్ధితో రియల్ ఎస్టేట్, రవాణా, పర్యాటక రంగాలు ఎదిగాయి. స్టార్ హోటల్స్ వచ్చాయి. హైదరాబాద్ అంతర్జాతీయ సదస్సులకు వేదికైంది. చదువుకొన్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగం లభించిన మంచి కాలం అది. లక్షలాది తెలుగుయువత సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడ్డారు. వేలాదిమంది చక్కని ఉద్యోగాలకోసం విదేశాలకు వెళ్ళారు. జీతాలు వేలల్లోనుంచి లక్షల్లోకి మారాయి. ప్రపంచాన్నే గడగడలాడించిన కరోనా మహమ్మారికి వ్యాక్సిన్ కనుగొన్నది మా భారతదేశమని ప్రధాని మోదీ అంతర్జాతీయ వేదికలపై గర్వంగా చెప్పుకున్నారంటే అందుకు చంద్రబాబు వేసిన పునాదులే కారణం. హైదరాబాద్లో ఆయన ముందుచూపుతో నెలకొల్పిన జీనోమ్ వ్యాలీలో 18దేశాలకు చెందిన 200 పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో 15వేల మంది సైంటిస్టులు, నిపుణులు పనిచేస్తున్నారు, నిత్య పరిశోధనలకు అది వేదికైంది. 150 కోట్లతో చంద్రబాబు నిర్మించిన గాంధీ ఆసుపత్రి యావత్ తెలంగాణకి కరోనా వైద్యాన్ని అందిస్తే, గచ్చీబౌలీలో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నేడు 'టిమ్స్'గా మారి ఉపయోగపడుతున్నది. వరల్డ్ బిజినెస్ స్కూళ్లలో అగ్రగామిగా నిలిచిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఈ నెల 16న తన 20వ వార్షికోత్సవం ఘనంగా జరుపుకుంటున్న తరుణంలో, దాని సృష్టికర్త చంద్రబాబు ఆ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనడం సముచితం, గర్వకారణం.

## రైతుకు ధీమా ఇవ్వని పంటల బీమా



వాన,చలి, ఎండ లాంటి వాతావరణ పరిస్థితులకు ప్రభావితమవుతూ, ఎటువంటి ఆచ్ఛాదనా లేకుండా ఆకాశం కింద నేరుగా సాగే ఉత్పత్తి ప్రక్రియ వ్యవసాయం. వాతావరణం సహకరిస్తే రైతులకు ఇబ్బంది లేదు. కానీ ప్రకృతి వైపరీత్యాలు – ముఖ్యంగా కరువులు, వర్షాభావ పరిస్థితులు, వడగండ్ల వానలు, పిడుగులు, భారీ వర్షాలు, వరదలు, తుఫాన్లు – సంభవిస్తే పంట దిగుబడులు పడిపోవడం, రైతులు సమస్తం కోల్పోవడం, పండించిన పంట కూడా నాణ్యంగా లేక నష్టాల ఊబిలో కూరుకుపోవడం జరుగుతుంది. రైతుల నష్టాలను తగ్గించి భరోసా ఇవ్వాలనే లక్ష్య ప్రకటనతో దేశంలో 1972లో మొదటిసారి పంటల బీమా కార్యక్రమం రూపొందించి, పైలట్ గా అమలు చేశారు. 50ఏళ్లు గడిచిన తరువాత కూడా దేశంలో పంటల బీమా పథకాల పరిధిలోకి వచ్చిన సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య చాలా తక్కువ. రైతులకు అందిన నష్ట పరిహారం, ప్రయోజనాలు కూడా తక్కువే. పైగా ఈ పథకాలు కొన్ని పంటలకు, కొన్ని ప్రాంతాలకు పరిమితమయ్యాయి. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం 2016 ఖరీఫ్ నుంచి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. ఈ పథకం అమలు ప్రక్రియలోకి ప్రైవేటు బీమా కంపెనీలను కూడా అనుమతించింది. నిర్దిష్ట మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. కానీ 2019–2020 నాటికే ఈ పథకాలు బలహీనతలను చాటుకున్నాయి. భారీ ప్రీమియం రేట్లతో ప్రైవేటు కంపెనీలను ఆకర్షించిన ఈ పథకాలు 50శాతం రైతులను కూడా బీమా పరిధిలోకి తీసుకురాలేకపోయాయి. రైతుల ప్రీమియం వాటా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రీమియం సబ్సిడీ వాటా మాత్రం వేల కోట్లకు చేరుకుంది. ఫలితంగా బీమా పరిధిలోకి వచ్చిన రైతులకు కలిగిన ప్రయోజనం తక్కువే అయినా, ప్రైవేటు, ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు మాత్రం వేల కోట్ల లాభాలను మూట కట్టుకున్నాయి. 2015–2016 గణాంకాల ప్రకారం దేశంలో 14 కోట్ల 60లక్షల మంది భూ కమతాలు ఉంటే, 2016–2017లో 5కోట్ల 83లక్షల మంది రైతులు బీమా పరిధిలోకి వచ్చారు. ఈ సంఖ్య 2019–2020 నాటికి 6కోట్ల 12లక్షల మందికి మాత్రమే పెరిగింది. 2016–17లో బీమా పరిధిలోకి వచ్చిన సాగు భూమి విస్తీర్ణం 5కోట్ల 61లక్షల హెక్టార్లు కాగా, 2019–2020 నాటికి అది 5 కోట్ల ఎకరాలకు పడిపోయింది. విస్తీర్ణం పడిపోయినా, రైతులు చెల్లించిన ప్రీమియం వాటా మాత్రం రూ.4078 కోట్ల నుంచి 4502 కోట్లకు పెరిగిపోయింది. ఈ వాటా డబ్బుతో కలిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నాలుగేళ్లలో బీమా కంపెనీలకు లక్షా 7 వేల 382 కోట్ల రూపాయలు ప్రీమియంగా చెల్లించాయి. కానీ ఈ కంపెనీలు రైతులకు చెల్లించిన పరిహారం కేవలం 92 వేల 878 కోట్ల రూపాయలు మాత్రమే. అంటే నాలుగేళ్లలో ఈ బీమా కంపెనీలు రూ.14,504 కోట్ల లాభాలను దండుకున్నాయి. రాష్ట్రంలో 2016–2017లో 9 లక్షల 74 వేల మంది, 2017–2018లో 10 లక్షల 96 వేల మంది, 2018–2019లో 7 లక్షల 99 వేల మంది, 2019–2020లో 10 లక్షల 33 వేల మంది రైతులు పంటల బీమా పరిధిలోకి వచ్చారు. రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులు ఉన్నారని దృష్టిలో ఉంచుకుంటే, ఈ సంఖ్య ఎంత తక్కువో అర్థమవుతుంది. 2016–2017లో 8 లక్షల 24 వేల హెక్టర్లు బీమా పరిధిలోకి రాగా, 2019–2020 నాటికి కేవలం 11 లక్షల 34 వేల హెక్టార్ల పంటల సాగు మాత్రమే బీమా పరిధిలోకి వచ్చింది. అంటే మొత్తం 1 కోటీ 45 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణంలో చాలా తక్కువ భూమి మాత్రమే బీమా పరిధిలోకి వచ్చింది. పైగా మొదటి రెండేళ్ళు ఎంతో కొంత బీమా పరిహారం సమయానికి చెల్లించినా, 2018–2019, 2019–2020 సంవత్స రాల పరిహారం మాత్రం – ఇంకా కొన్ని సమస్యలు పెండింగులో ఉన్నప్పటికీ – ఈ మధ్యనే రైతులకు అందింది. 2020 ఖరీఫ్ నుంచి రాష్ట్రంలో పంటల బీమా పథకాలు పూర్తిగా ఆగిపోయాయి. సీజన్ పూర్తి అయిన రెండు నెలల లోపే బీమా పరిహారం రైతులకు చెల్లించాలని మార్గదర్శకాలు ఉన్నప్పటికీ ఆ నియమం అమలు కావడం లేదు. పంటల బీమా పథకం అమలు చేయకపోవడమే కాదు, గత మూడేళ్లుగా ఇన్?పుట్ సబ్సిడీగా ఒక్క రూపాయి కూడా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయంగా అందించలేదు. ఈ విషయంలో రాష్ట్ర హైకోర్టు రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా అమలు చేయకుండా సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లింది. అన్ని పంటలలో సాగు ఖర్చులు భారీగా పెరిగిపోయాయి. రైతులకు ఎంఎస్పి కూడా చట్టబద్ధ హక్కుగా అందడం లేదు. ప్రకృతి వైపరీత్యాలు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. కానీ పంటల బీమా కింద అందే పరిహారం కానీ, ఇన్?పుట్ సబ్సిడీగా అందే మొత్తాలు కానీ, రైతులకు జరిగే నష్టంలో 10 శాతం కూడా పూడ్చవు. పైగా ఈ బీమా పరిహారం, ఇన్?పుట్ సబ్సిడీ మొత్తాలు తప్పకుండా వాస్తవ సాగుదారులకే అందుతాయన్న గ్యారంటీ లేదు. కౌలు రైతులు, పోడు రైతులు, భూమిపై హక్కులు లేని మహిళా రైతులు ఈ పరిహారం అందక ఎక్కువ నష్టపోతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి అనివార్యంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులకు పంట రుణాలు సకాలంలో అందకపోవడం, స్వయంగా ప్రీమియం చెల్లించడానికి రైతుల ఆదాయాలు అతితక్కువ ఉండడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీమా కంపెనీలకు సకాలంలో ప్రీమియం చెల్లించకపోవడం, పంట దిగుబడులు అతి తక్కువగా ఉండడం, ఇండెమ్నిటి స్థాయి 80శాతంగా ఉండడం, పరిహారం చెల్లింపుకు ఏడేళ్ళ సగటుతో పంట సగటు దిగుబడులు లెక్కించడం, ఎక్కువ పంటలకు గ్రామం యూనిట్ గా పంటల బీమా పథకం అమలు కాకపోవడం వల్లా బీమా ప్రయోజనాలు రైతులకు అందడం లేదు. వాతావరణ పంటల బీమా పథకంలో కొన్ని పంటలు మాత్రమే ఉంటున్నాయి. వరి ధాన్యం కంకులు నీళ్ళలో ఎక్కువ రోజులు మునిగి ఉండి నష్టం జరిగినా బీమా పరిహారం అందడం లేదు. అడవి జంతువుల వల్ల జరిగే పంట నష్టాలను బీమా పరిధిలోకి తేవాలని 2017లోనే నిర్ణయించినా, రాష్ట్రం అమలు చేయడం లేదు. కేంద్రం తన వాటాగా చెల్లించాల్సిన ప్రీమియం సబ్సిడీ మొత్తాన్ని 50 శాతం నుండీ 30 శాతానికి తగ్గించుకోవడం, రైతులు బీమా పథకంలో చేరాలా వద్దా అనేది రైతుల అభీష్టానికే వదిలేయడం తదితర కారణాల వల్ల కూడా ఈ బీమా పథకాల అమలు ఆగమ్యగోచరంగా తయారయ్యింది. రైతులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 ఖరీఫ్ నుంచి అన్ని పంటలకూ గ్రామం యూనిట్ గా స్వంత పంటల బీమా పథకాలను అమలు చేయాలి. ఎప్పటికప్పు డు నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి పంట నష్టపరిహారాలను చెల్లించాలి.

## శీతాకాల సమావేశాల్లోనైనా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించేనా!

వాస్తవానికి అన్ని రాజకీయ పార్టీలు...చట్టసభల్లో 1/3వ వంతు మహిళా రిజర్వేషన్ చట్టం చేస్తామని ఎన్నికల ప్రణాళికలలో, ఎన్నికల ప్రచారంలో మహిళా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వాగ్దానాలు చేస్తున్నాయి. ఓట్ల కోసం, రాజకీయ సభల కోసం మహిళలను ఉపయోగించుకుంటున్నాయి. పార్టీలో పదవులు, ఎన్నికల్లో సీట్లు ఇవ్వటంలో మొండిచెయ్యి చూపుతున్నాయి. సంవత్సరాలు గడిచినా రిజర్వేషన్ ఊసే ఎత్తటం లేదు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరిగితే శాసనాలు రూపొందించడంలో, ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషించే వీలు కలుగుతుంది. ఇంటాబయటా నిర్ణయాధికారాలలో మహిళల స్థానం మారకుండా సమాజాభివృద్ధి జరగదని చరిత్ర చెబుతోంది. అణిచివేత నుంచి విముక్తి, స్వతంత్ర వ్యక్తిత్వం ఈ దేశంలో మహిళలకు ప్రధానమైనవి. ప్రపంచ లింగ సమానత్వ సూచీ–2022లో భారతదేశం 146 దేశాలకుగాను 135వ స్థానంలో ఉంది. అత్యధిక లింగ వివక్షత కలిగిన దేశాల్లో భారత్ ఒకటిగా ఉందని 'ప్రపంచ ఆర్థిక వేదిక' (వరల్డ్ ఎకనామిక్ ఫారమ్) గణాంకాలు చెబుతున్నాయి. ఈ దశలో మహిళలకు కావలసినది కంటితుడుపు చర్యలు కాదు. రాజకీయ రంగంతో సహా అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి. 'మహిళల స్థాయిని చూసి ఒక దేశ పరిస్థితి ఎలా ఉందో చెప్పవచ్చు' అని ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ పేర్కొన్నారు. కొంతమంది మహిళలు పలు రంగాల్లో అత్యున్నత స్థానాలు అధిరోహిస్తూ ఉండవచ్చు. ఇందిరాగాంధీ భారత ప్రధానిగా రాజకీయ రంగంపై బలమైన ముద్ర వేయగలిగినప్పటికీ పురుషులతో సమాన అవకాశాలకు వచ్చేసరికి స్త్రీలు ఇప్పటికీ ఎంతో దూరంలో ఉండటం దురదృష్టకరం. లింగవివక్ష ఉండకూడదని, స్త్రీపురుష సమాన అవకాశాలను రాజ్యాంగం కల్పించింది. కానీ 75 ఏళ్ళ స్వాతంత్ర్యం తర్వాత స్త్రీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అమ్మ కడుపులో పడినప్పటి నుంచే ఆడపిల్లను హతమార్చే కుట్ర సాగుతోంది. పురుషాధిక్య సమాజంలో సామాజిక కట్టుబాట్లు, దురాచారాలు, స్త్రీల పట్ల పెనుశాపాలుగా మారుతున్నాయి. వరకట్న నిషేధ చట్టం, అత్యాచార నిరోధక చట్టం, నిర్భయ చట్టాలు వచ్చినా నేరాల సంఖ్య తగ్గకపోగా పెరుగుతున్నాయి. ఇంటాబయటా మహిళలు అభద్రతా భావంతో జీవించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. "అభివృద్ధికి గీటురాళ్ళలో రాజకీయాలలో మహిళా సాధికారిత కూడా ఒకటి. జనాభాలో సగభాగమైన మహిళలను విధాన నిర్ణయాల్లో భాగస్వాములను చేస్తేనే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం ఉంటుంద"ని ప్రపంచ ఆర్థిక వేదిక పేర్కొంది. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని గొప్పలు చెప్పుకొనే మన దేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా తెరమరుగున పడింది. సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభలలో 1/3 వంతు రిజర్వేషన్లు కల్పించాలని మహిళా సంఘాలు సుదీర్ఘ కాలంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయి. 1996 సంవత్సరంలో లోక్సభలో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రభస జరిగింది. ఆర్జెడి, ఎస్పి లకు సంబంధించిన లల్లూ, ములాయం, శరద్ యాదవ్లు బిల్లు కాగితాలు చించివేశారు. సభ సజావుగా జరగకుండా గందరగోళం సృష్టించారు. మహిళా రిజర్వేషన్ వలన కుటుంబ జీవనం, సామాజిక సంబంధాలు దెబ్బతింటాయని బిజెపి అభ్యంతరం ప్రకటించింది. వామపక్షాలు మినహా రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీలకు ఏకాభిప్రాయం లేదని బిల్లు సెలక్ట్ కమిటీకి పంపబడింది. గీతా ముఖర్జీ నాయకత్వాన ఏర్పడిన పార్లమెంటరీ సెలక్ట్ కమిటి ఏకగ్రీవంగా యథాతథంగా బిల్లును ఆమోదించమని తెలిపింది. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడున్నరేళ్ళలో మహిళా బిల్లు ప్రస్తావనే లేదు. మహిళా బిల్లు గురించి మోడీ బెల్లం కొట్టిన రాయిలా ఒక్క మాట కూడా మాట్లాడరు. లోక్సభలో ఎస్.సి, ఎస్.టి లకు రిజర్వేషన్లు ఉన్నాయి. చట్టసభల్లో ఓబిసీలకు రాజ్యాంగం ఎటువంటి రిజర్వేషన్లు కల్పించలేదు. ఈ అంశంపైన పార్లమెంట్లో విడిగా చర్చను చేపట్టాలి. పార్లమెంట్లో అలా చర్చ చెయ్యకుండా మహిళా బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మాత్రం రగడ చేస్తున్నారు. వాస్తవానికి అన్ని రాజకీయ పార్టీలు...చట్టసభల్లో 1/3వ వంతు మహిళా రిజర్వేషన్ చట్టం చేస్తామని ఎన్నికల ప్రణాళికలలో, ఎన్నికల ప్రచారంలో మహిళా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వాగ్దానాలు చేస్తున్నాయి. ఓట్ల కోసం, రాజకీయ సభల కోసం మహిళలను ఉపయోగించుకుంటున్నాయి. పార్టీలో పదవులు, ఎన్నికల్లో సీట్లు ఇవ్వటంలో మొండిచెయ్యి చూపుతున్నాయి. సంవత్సరాలు గడిచినా రిజర్వేషన్ ఊసే ఎత్తటం లేదు. మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరిగితే శాసనాలు రూపొందించడంలో, ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషించే వీలు కలుగుతుంది. మహిళలు వంటింటికి, పిల్లల్ని కని పెంచటానికి, కుటుంబ ఆలనా పాలనా బాధ్యత వహించాలని...అంతవరకే పరిమితం కావాలనే మనువాద సిద్ధాంతకర్తల ఏలుబడిలో బిల్లుకి మోక్షం కలగదు. పైగా తమ రాజకీయ గుత్తాధిపత్యానికి బీటలు పడతాయనే భయం పాలక వర్గ రాజకీయ పార్టీలలో ఉంది. అనేక ప్రజా వ్యతిరేక బిల్లులు ఏకపక్షంగా ఆమోదింపచేసుకునే పాలక పార్టీలు మహిళా బిల్లును మాత్రం ఏకాభిప్రాయం పేరుతో సంవత్సరాల తరబడి పెండింగ్ పెడుతున్నాయి. రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళా బిల్లు గత 12 ఏళ్ళుగా పార్లమెంట్ గోడలకు వేలాడుతోంది. మనకన్నా వెనుకబడిన రువాండా, టాంజానియా, ఉగాండా, ట్యునీషియా, దక్షిణ సూడాన్ వంటి ఆఫ్రికా దేశాలే కాదు. మన పొరుగున ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాల చట్టసభల్లో మనకన్నా మహిళల సంఖ్య మెరుగ్గా ఉంది. దేశ జనాభాలో సగభాగం మహిళలు ఆ మేరకు రాజకీయ రంగంతో సహా అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి. కానీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లకు ఉద్దేశించిన బిల్లునే గట్టెక్కించలేక మూలనపడేసిన ఘనత మన నాయకులది. మహిళలు సాధికారిత సాధించారని ఎవరెన్ని కబుర్లు చెప్పినా వాస్తవ పరిస్థితులు అపహాస్యం చేస్తున్నాయి. ఉన్నత పదవుల్లో ఉన్న రాష్ట్రపతి, ఒకరిద్దరు మంత్రులను చూపించి మహిళలందరూ సాధికారిత సాధించారని ప్రచారం చేస్తున్నారు. మహిళలు సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఓటుహక్కు సాధించుకున్నారు. 1962 నుండి 2014 వరకు పాలనలో మహిళా ఓట్ల శాతం పెరుగుతూ వచ్చింది. పాలనలో మహిళల భాగస్వామ్యం కొరకు జరిగిన ఉద్యమాల ఫలితంగా 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా వచ్చిన రిజర్వేషన్లను వినియోగించుకొని స్థానిక సంస్థల్లో మహిళలు 14 లక్షల మంది పాలన సాగిస్తున్నారు. ఎన్నికైన మహిళా ప్రతినిధులను పక్కన పెట్టి వారికి బదులుగా భర్త లేదా కుటుంబ సభ్యులే అన్ని వ్యవహారాలూ చక్కబెడుతున్నారు. భారత రాజ్యాంగం ఏం చెప్తోంది? చట్టం ముందు అందరూ సమానులే. కుల, మత, లింగ ప్రాంతాల పేరుతో వివక్ష నిషేధం... అని 14,15 అధికరణాలు చెప్తున్నాయి. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన పాలకులు రాజ్యాంగ హక్కులు కాలరాస్తున్నారు. మహిళా సాధికారిక కనుచూపుమేరలో కనిపించటంలేదు.

## హ్యాట్రిక్ కోసం సునీతా యత్నం



నల్గొండ, డిసెంబర్ 15,:యాదాద్రి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయం కొసం ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండలాలపై పట్టు సాధించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు ఎమ్మెల్యే. అయితే ఆమె చర్యలు పార్టీ కేడర్‌లో అసంతృప్తికి కారణం అవుతున్నాయట. చాలాకాలంగా ఎమ్మెల్యే సునీతా ఆమె భర్త నల్లగొండ ఆఅఅః ఛైర్మన్ మహేందర్ రెడ్డిలు మండలాల వారీగా సీనియర్లను కాదని మరికొందరిని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అధికారపార్టీలో మొదటి నుంచి ఉన్న గులాబీ నేతలు గుర్రుగా ఉన్నారట. సునీతా మహేందర్‌రెడ్డి వైఖరితో తుర్కపల్లి, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట మండలాల్లో ప్రభావం చూపించే నాయకుడు ఒకరు పార్టీని వీడి వెళ్లిపోయినట్టు టాక్. రాజపేటకు చెందిన కీలన నాయకుడు సైతం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారట. దీనికితోడు ఆలేరులో ఎమ్మెల్యేను విభేదిస్తున్న గులాబీ నేతలు ఎప్పుడు బ్లాస్ట్ అవుతారో అనే ఆందోళన కేడర్‌లో నెలకొందట. ఎం ఆత్మకూరు మండలంలో నిన్న మొన్నటి వరకు యాక్టివ్‌గా పనిచేసిన ఇద్దరు నేతలు.. ఇప్పుడు పార్టీవైపు కన్నెత్తి కూడా చూడటం లేదని చెబుతున్నారు.తాజాగా యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్లను టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. దీనిపై స్థానిక టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కుతకుటలాడుతున్నట్టు సమాచారం. మున్సిపాలిటీపై పట్టు సాధించేందుకే పార్టీలో చేర్చుకున్నామని ఎమ్మెల్యే చెబుతున్నప్పటికీ.. స్థానిక టీఆర్ఎస్ నేతలతోపాటు మున్సిపల్ ఛైర్మన్ గుర్రుగా ఉన్నారట. రానున్న రోజుల్లో మున్సిపాలిటీలో సొంత బలాన్ని పెంచుకునేందుకే ఎమ్మెల్యే ఈ ఎత్తుగడ వేశారని మున్సిపల్ ఛైర్మన్ తదితరులు అనుమానిస్తున్నారట. అంతేకాదు.. మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని కదిలించేందుకు ఎమ్మెల్యే అడుగులు వేస్తున్నారని సందేహిస్తున్నారు. ఈ పరిణామాలకు తోడు.. ఎమ్మెల్యే సునీత భర్త మహేందర్‌రెడ్డి సైతం ఆలేరులో చాలా యాక్టివ్‌గా ఉంటున్నారు. రెండుసార్లు సునీత ఎమ్మెల్యేగా ఉండటం.. వచ్చే ఎన్నికల్లో ఆమెకు టికెట్ నిరాకరించినా.. పార్టీలో ప్రతికూలత కనిపించినా.. టికెట్ రేస్‌లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారట మహేందర్‌రెడ్డి.మునుగోడు ఉపఎన్నిక సమయంలో టీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్‌కు ఎమ్మెల్సీ హామీ ఇచ్చారని సమాధాన పడినా.. మరో నేత పోటీకి రాకుండా జాగ్రత్త పడుతున్నారట ఎమ్మెల్యే భర్త. అయితే సునీత తీరుతో దూరం జరుగుతున్న పార్టీ నేతలు.. మహేందర్‌రెడ్డికి ఏ మేరకు చేరువ అవుతారో అని సందేహిస్తున్నారట. వచ్చే ఎన్నికల్లో అయితే సునీత లేకపోతే నేను అంటున్న ఆమె భర్త మహేందర్‌రెడ్డికి పరిస్థితులు అనుకూలిస్తాయా అనేది కేడర్ ప్రశ్న. అందుకే ఆలేరు గులాబీ శిబిరంలో అలజడిపై ఆసక్తిగా చర్చించుకుంటున్నాయి పార్టీ శ్రేణులు.

# చిన్నారులకు శాపంగా కేన్సర్



కేన్సర్' భూతం, ఇప్పుడు పేద ధనిక తేడా లేకుండా బాల్యాన్ని కూడా మింగేస్తోంది. లుకేమియా, మెదడు కేన్సర్, లింఫోమా, న్యూరోబ్లాస్టోమా, విల్మ్స్ ట్యూ మర్ వంటి కేన్సర్లు చిన్నారులను నులిపెడుతున్నాయి. బలహీన ఆరోగ్య వ్యవస్థ కలిగిన తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లోనే బాల్య కేన్సర్ల భారం అధికంగా ఉంది. మన దేశంలో మొత్తం కేన్సర్ కేసుల్లో 1.6 నుంచి 4.8 శాతం వరకు పదిహేనేళ్ల కంటే తక్కువ వయస్సు పిల్లల్లో కనిపిస్తోంది. పది శాతం కేసులు మాత్రమే జన్యుపరమైన కారణాల వల్ల సంభవిస్తున్నాయి.ఏడాదిలోపు పిల్లల్లో తలెత్తే కేన్సర్లలో 'న్యూరోబ్లాస్టోమా' ఒకటి. నాలుగేళ్లలోపు పిల్లల్లో లుకేమియా సాధారణంకాగా, 916 ఏళ్ల పిల్లల్లో బోన్ కేన్సర్లు అధికంగా ఉంటున్నాయి. ప్రతి ఏటా సుమారు 75 వేల మంది పిల్లలు కేన్సర్‌కు గురవుతున్నట్లు 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' తెలిపింది. గ్లోబల్ చైల్డ్ హుడ్ కేన్సర్ నిష్పత్తిలో కనీసం 20 శాతం కేసులు మన దేశంలోనే ఉన్నాయి. 514 ఏళ్ల పిల్లల్లో సుమారు 50 శాతం మరణాలకు కేన్సర్ సంబంధిత వ్యాధులు కారణమవుతున్నాయని ఆ సంస్థ వెల్లడించింది. సరైన అవగాహన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ద్వారా కేన్సర్ సమస్యని అధిగమించవచ్చని ఆరోగ్య నిపుణులు తెలియజేస్తున్నారు కేన్సర్ అనగానే ముందుగా పెద్దవాళ్లే గుర్తుకొస్తారు. కానీ, కేన్సర్ బాధితుల్లో ఐదు శాతం పిల్లలే ఉంటున్నారు. చెడు అలవాట్ల వంటి ముప్పు కారకాలేవీ లేకపోయినా పిల్లలు కేన్సర్ బారినపడటం దురదృష్టంగానే భావించాలి. పుట్టుకతోనే జన్యువుల పని తీరు అస్తవ్యస్తం కావటం దీనికి మూలం.

అయితే సరైన సమయంలో గుర్తించగలిగితే పిల్లల్లో తలెత్తే కేన్సర్లనీ దాదాపుగా నయం చేయవచ్చు. పెద్దవారిలో 60 65 శాతం మందిలో కేన్సర్ తగ్గితే, పిల్లల్లో 85 90 శాతం మందిలో పూర్తిగా నయం చేయవచ్చు. ప్రాథమిక దశలో గుర్తించి సరైన చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చు. వ్యాధి ముదిరాక గుర్తించినా ఫలితం అంతగా ఉండదు.ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా కేన్సర్ బారినపడిన చిన్నారుల్లో సగం మంది వ్యాధి గుర్తించక, వైద్యం అందక మరణిస్తున్నారని ఓ అధ్యయనంలో వెల్లడయింది. ప్రతి ఏటా కొత్తగా రెండు లక్షల మంది చిన్నారులకు కేన్సర్ సోకుతున్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. కేన్సర్ కేసులు ఎక్కువగా ఆఫ్రికా, దక్షిణ మధ్య ఆసియా, పసిఫిక్ ఐలాండ్స్‌లో నమోదవుతున్నా యి. 2015 నుంచి ప్రపంచంలోని చాలా దేశాల్లో లింఫోబ్లాస్టిక్ లుకేమియా వ్యాపిస్తోంది. అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో కేన్సర్ బాధిత చిన్నారులకు అవసరమైన మందులు, ఆహారం అందుబాటులో ఉండటం లేదు. దీంతో కేన్సర్ సోకిన అత్యధిక మంది పిల్లలు ఐదేళ్ళకు మించి బతక్కపోవడానికి, కేన్సర్‌ను సకాలంలో గుర్తించకపోవడం, వైద్యం ఖర్చు భరించలేనంతగా ఉండడం, మధ్యలోనే చికిత్స ఆగిపోవడం వంటి కారణాలు చిన్నారుల పాలిట శాపంగా మారాయి. ఢిల్లీలోని ఎయిమ్స్‌, చెన్నైలోని అడయార్ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లలో సేకరించిన డేటా ప్రకారం అబ్బాయిల్లోనే కేన్సర్ లక్షణాలు అధికంగా ఉంటున్నట్లు ఢిల్లీలోని 'పాపులేషన్ బేస్డ్ కేన్సర్ రిజిస్ట్రీ ఆఫ్ ఇండియా' తెలిపింది. అమ్మాయిల్లో కేన్సర్ బారిన పడినా బయటకు పొక్కనీవ్వకుండా ఉంచడం వల్ల అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉంటున్నట్లు భావిస్తున్నారు. కేన్సర్ సోకినప్పటికీ లింగ వివక్ష కారణంగా వారిని ఆసుపత్రి వరకు తీసికెళ్లి వైద్యులకు చూపించకపోవడమే ఇందుకు కారణమని వైద్య నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఒకవేళ పరీక్షల్లో వారికి కేన్సర్ అని తేలినా, చికిత్స చేయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. చికిత్స ఖర్చు పెరిగే కొద్దీ అమ్మాయిల విషయంలో వివక్ష చూపిస్తున్నారు. దక్షిణ భారతంతో పోలిస్తే ఉత్తరాదిన; మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో కేన్సర్ బాధితులకు చికిత్స విషయంలో ఈ లింగ వివక్ష ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోంది. కేన్సర్ పరీక్షల విషయంలోనే కాదు, ఎంతో మంది కేన్సర్ బాధితులు అత్యంత ఖరీదైన మూలకణ మార్పిడి చికిత్స చేయించుకుంటున్నారో అనే అంశాన్ని కూడా వైద్యులు పరిశీలించారు. ఈ విషయంలో కూడా లింగ వివక్ష ఉన్నట్లు స్పష్టమైంది. అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలకే ఎక్కువగా చికిత్స చేయిస్తున్నట్లు అధ్యయనంలో వెల్లడయింది. ప్రజల్లో ఉన్న ఈ తరహా ఆలోచనాధోరణని మార్చాలని వైద్యులు తెలియజేస్తున్నారు. మన రాష్ట్రం విషయానికొస్తే సుమారు ఐదు వేల మంది చిన్నారులు ప్రతి ఏటా కేన్సర్‌కు గురవుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జన్యుపరంగానే ఎక్కువ మంది దీని బారినపడుతున్నట్లు తేలింది. పదేళ్ల వయస్సులోపు పిల్లల సంఖ్య అధికంగా ఉంటోంది. ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో మధ్య తరగతి, ఆ కింది స్థాయి వారి సంఖ్య అధికంగా ఉంటోంది. జన్యుపరంగా తల్లిదండ్రుల్లోని క్రొమోజోముల స్థాయిని బట్టి 10 లేదా 11 ఏళ్లకు కూడా కొందరు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. స్క్రీనింగ్‌కు రాకపోతుండడంతో కేన్సర్‌కు గురైన వారి సంఖ్య గణనీయంగానే ఉంటున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా, ప్రజల్లో చైతన్యం పెరిగినా నేటికీ చాలా మంది రోగ నిర్ధారణకు ముందుకు రావడం లేదు. యుక్త వయస్సుతో పాటు చిన్నారుల్లో వచ్చే కేన్సర్ ప్రమాదకరం కాగా, 50 శాతం జన్యు సంబంధంగా వస్తే, మరో 20 శాతం అలవాట్ల కారణంగా సంభవిస్తున్నాయి. నాలుగు తరాల కిందటి వారిలో ఈ వ్యాధి లక్షణాలు ఉన్నా, ఆ తర్వాత పిల్లలకు కేన్సర్ సోకే ప్రమాదముంది. వీటిని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. అప్పుడే త్వరగా చికిత్స అందించడానికి సాధ్యమవుతుంది.కేన్సర్ బారిన పడిన చిన్నారుల్లో 3వ వంతు అసంపూర్ణ చికిత్స కారణంగా బతికే అవకాశాన్ని కోల్పోతున్నారు. దిగువ, మధ్యతరగతి ఆదాయం కలిగిన దేశాల్లో 30 శాతం మంది చికిత్సను మధ్యలోనే వదిలేస్తున్నారు. మరింత పేదరికంలో ఉన్న దేశాల్లో 99 శాతం మంది చికిత్స చేయించకపోవడం, లేదంటే చికిత్సను మధ్యలోనే నిలిపి వేయడం జరుగుతోంది. ఇక ప్రత్యామ్నాయ, సాంప్రదాయ చికిత్స విధానాన్ని అనుసరిస్తున్న వారు 31 శాతం ఉండగా, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక చికిత్సను మానుకుంటున్నవారు 28 శాతం ఉన్నారు. ఇక కేన్సర్‌కు చికిత్స లేదనీ, నయం కాని వ్యాధని భావిస్తున్న వారు 26 శాతం. ఏదేమైనా అందివచ్చిన ఆధునిక వైద్య చికిత్స ద్వారా కేన్సర్‌ను నయం చేయడానికి వైద్యులు కృషి చేస్తున్నారు.ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక వైద్యశాలలను ఏర్పాటు చేసి ఉచితంగా చికిత్సను అందిస్తున్నది. చికిత్సలో భాగంగా కీమోథెరపీ ప్రధానమైనది. ఒక్కోసారి సర్జరీ చేయాల్సి రావొచ్చు. రేడియేషన్ వల్ల దుష్ప్రభావాలు ఉండటానికి ఆస్కారముంది. పది, పదిహేను సంవత్సరాల తర్వాత ఈ దుష్ప్రభావాలు బయటపడే అవకాశముంటుంది. అందుకే వీలైనంత వరకు రేడియేషన్ లేకుండానే చికిత్స చేయడానికి వైద్యులు ప్రయత్నిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రం రేడియేషన్‌ను ఉపయోగిస్తున్నారు.

## హైదరాబాదులో సాలార్జంగ్ మ్యూజియంను ప్రారంభించి నేటికి 71 ఏళ్లు



దేశంలో ఉన్న మూడు ప్రఖ్యాత జాతీయ మ్యూజియంల్లో సాలార్జంగ్ మ్యూజియం ఒకటి. మూసినది తీరంలో ఉన్న ఈ మ్యూజియంలో దాదాపు 48 వేల చారిత్రక వస్తువులను ఇక్కడ భద్రపరించారు. నిజాం నవాబుల ప్రధాని మూడో సాలార్జంగ్ మీర్ యూసఫ్ అలీఖాన్ ప్రపంచ వ్యాప్తంగా పర్యటించి సేకరించిన అరుదైన కళాఖండాలను ఇక్కడ చూడొచ్చు.సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన కార్పెట్లు, ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు చైనా, నేపాల్, ఉత్తర అమెరికా, జపాన్ దేశాల నుంచి సేకరించిన కళాఖండాలను కూడా ఇక్కడ చూడొచ్చు. టిప్పుసుల్తాన్, ఆసిఫ్‌జాహీ, జహంగిర్, నూర్జహాన్, షాజహాన్‌లకు చెందిన వస్తువులు కూడా ఇక్కడ ఉన్నాయి. మ్యూజియంలోని 78 గదుల్లో వీటిని భద్రపరిచారు. సాలార్జంగ్ మ్యూజియం1951 నుంచి.. : 1949లో మూడో సాలార్జంగ్ మరణించిన తర్వాత ఆయన కళాసంపదను స్వాధీనం చేసుకోడానికి ఆయన బంధువులు పోటీపడ్డారు. దీంతో సాలార్జంగ్ ఎస్టేట్ కమిటీ ఆ సంపదను భద్రపరిచింది. నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1951, డిసెంబరు 16న సాలార్జంగ్ నివాసమైన దివాన్‌దేవిడిలోని ఐనఖానాలో మొదటిసారిగా ఈ కళాఖండాల ప్రదర్శనను ప్రారంభించారు. 1962లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చట్టం చేయడంతో సాలార్జంగ్ మ్యూజియంలోని కళాఖండాలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి. అనంతరం నయాపూల్ సమీపంలోని దారుల్‌షిఫాలోని ఉన్న ప్రస్తుత భవనానికి తరలించారు. దీన్ని 1968, జులై 24న నాటి రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ ప్రారంభించారు.అబ్బురపరిచే కళాఖండాలు: మ్యూజియంలో ఉన్న వెల్డ్‌రెబెక్కా పాలరాతి విగ్రహం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అలాగే ఒకే విగ్రహంలో ముందు వైపు పురుషుడి రూపం, వెనుక వైపు స్త్రీ రూపం ఉన్న విగ్రహం అప్పటి కళా నైపుణ్యాన్ని తెలియజేస్తుంది. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్, జహంగీర్ చురకత్తి, నూర్జహాన్ పండ్లు కోసే కత్తి, 12వ శతాబ్దం నాటి యాఖాతి ఉల్-మస్తామీ ఖురాన్‌తో పాటు వివిధ రకాల తుపాకులు, గ్రంథాలు, ఖడ్గాలను ఇక్కడ చూడొచ్చు.ఎన్నో ప్రత్యేకతలు: ప్రపంచంలోని విభిన్న యూరోపియన్, ఆసియా తదితర దేశాల కళాత్మక వస్తువులను చూడాలంటే సాలార్జంగ్ మ్యూజియాన్ని సందర్శించాల్సిందే. హైదరాబాద్ ప్రధాన మంత్రి ఏడో నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ సేకరణలు కూడా ఇక్కడ ఉన్నాయి. ఇస్లామియ కళాఖండాలు, ప్రాచీన ఖురాన్ ప్రతులూ, నగలూ, నగిషీలూ, యుద్ధ సామాగ్రీ, పర్షియా తివాచీలను కూడా ఇక్కడ చూడొచ్చు.సందర్శన వేళలు: ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు. ప్రతి శుక్రవారం సెలవు.


## కిషన్ రెడ్డికి పార్టీ బాధ్యతలు...?



హైదరాబాద్, డిసెంబర్ 15, :కిషన్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో కిందిస్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకూ ఎదిగిన నేత. కష్టపడి పైకి వచ్చిన లీడర్. కిషన్ రెడ్డి తన అదృష్టాన్ని నమ్ముకున్నారు తప్ప దశాబ్దాల పాటు పార్టీలో ఉన్నా ఏమాత్రం నిరాశ చెందలేదు. చివరకు లక్ ఆయన ఇంటి తలుపు తట్టింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయిన కిషన్ రెడ్డి తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గెలుపొందారు. సికింద్రాబాద్ నుంచి గెలిచిన కిషన్ రెడ్డి ఏకంగా ఎంపీ అయిపోయారు. అంతటితో ఆగకుండా ఆయనకు మోదీ మంత్రివర్గంలో తొలుత సహాయ మంత్రి పదవి దక్కింది. ఆ తర్వాత పూర్తిస్థాయి హోదాలో కేంద్రమంత్రిగా మారిన కిషన్ రెడ్డిని ఇక ఎవరూ ఆపలేకపోయారు. తొలి నుంచి భారతీయ జనతా పార్టీని నమ్ముకున్న నమ్మకమైన నేత కిషన్ రెడ్డి. వెంకయ్యనాయుడి శిష్యుడిగా ఆయనకు పేరుంది. ఆ తర్వాత పార్టీ అధ్యక్షుడిగా అయ్యారు. ఎమ్మెల్యే అయ్యారు. ఇప్పుడు ఎంపీ, కేంద్రమంత్రి కూడా చిన్న వయసులోనే కాగలిగారు. బీజేపీలో అసాధ్యం కానిది ఏమీ ఉండదన్నది కిషన్ రెడ్డి రాజకీయ జీవితాన్ని చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. ఇప్పుడిప్పుడే తెలంగాణలో బీజేపీ బలం పెరుగుతుంది. దక్షిణాదికి తెలంగాణను గేట్ వేగా కూడా పార్టీ అధినాయకత్వం గట్టిగా నమ్ముతుంది. పార్టీ హైకమాండ్ కు నమ్మకమైన నేతలు అవసరం. బండి సంజయ్, కిషన్ రెడ్డి, లక్ష్మణ్ వంటి నేతలు పార్టీకి మరింత ఉపయోగపడాల్సి ఉంటుంది. అదే ఇప్పుడు కిషన్ రెడ్డికి పదవీ గండాన్ని తెచ్చిపెడుతుందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కిషన్ రెడ్డిని అసెంబ్లీకి పోటీ చేయించాలన్న ఆలోచనతో పార్టీ హైకమాండ్ ఉన్నట్లు చెబుతున్నారు. ఒకవేళ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కిషన్ రెడ్డి అవసరమవుతారని భావిస్తున్నారు. పైగా రెడ్డి సామాజికవర్గాన్ని కూడా ఆకట్టుకోవడానికి కిషన్ రెడ్డి ఉపయోగపడతారని పార్టీ అధినాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ కు కొంత అనుకూలంగా ఉన్న రెడ్డి సామాజికవర్గాన్ని కమలం వైపునకు తిప్పుకోవాలంటే కిషన్ రెడ్డిని తిరిగి రాష్ట్ర రాజకీయాల్లో యాక్టివ్ చేయాలని పార్టీ అధినాయకత్వం మదిలో ఆలోచన మొదలయినట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి.అదే జరిగితే కిషన్ రెడ్డిని మంత్రి పదవి నుంచి తప్పించే అవకాశాలున్నాయి. ఆయనకు పార్టీలో కీలక పదవి ఇవ్వడమే కాకుండా అసెంబ్లీకి పోటీ చేయిస్తారన్న టాక్ కూడా బలంగా వినపడుతుంది. వచ్చే ఎన్నికల్లో కిషన్ రెడ్డి అంబర్‌పేట్ నుంచి పోటీ చేస్తారంటున్నారు. 2009, 2014 ఎన్నికల్లో వరసగా అంబర్‌పేట్ నుంచి విజయం సాధించిన కిషన్ రెడ్డి 2018 లో జరిగిన ఎన్నికల్లో కేవలం వెయ్యి ఓట్ల తేడాతోనే టీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్ చేతిలో ఓటమి పాలయ్యారు. అంబర్‌పేట్ లో ప్రతి గల్లీ కిషన్ రెడ్డికి సుపరిచితమే. ఆయన అందరినీ పలుకరించే తత్వం ఉన్న నేత. సమస్యలను సావధానంగా వింటారు. అందుకే కిషన్ రెడ్డిని మరోసారి పోటీ చేయించి ఈ సీటును దక్కించుకోవాలన్న యోచనలో బీజేపీ అధినాయకత్వం ఉన్నట్లు తెలిసింది. అందుకోసమే కిషన్ రెడ్డిని మంత్రి పదవి నుంచి తప్పించి రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కు కేంద్ర మంత్రి పదవి ఇస్తారన్న ప్రచారం మాత్రం బలంగా జరుగుతుంది. ఏం జరుగుతుందో చూడాలి.

## ఖర్గే తీసుకున్న చొరవ అభినందనీయం..: వీహెచ్

హైదరాబాద్: చైనా భూ ఆక్రమణలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు విమర్శించారు. గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ 'ఇది మన దేశ భవిష్యత్.. అందరూ ఆలోచించాలి.. చైనాకు అడ్డుకట్ట వేయకపోతే దేశానికి ఎంతో నష్టం' అని వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తాలని మల్లిఖార్జున ఖర్గే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు. ఖర్గే తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. బీసీ క్రిమిలేయర్ ఎత్తేయ్యాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని, బీసీ జనగణన జరపాలని వీహెచ్ డిమాండ్ చేశారు.సీఎం కేసీఆర్ కుటుంబంపై సోషల్ మీడియాలో వార్తలు పెట్టారని తమ వార్ రూమ్‌ను పోలీసులు సీజ్ చేశారని వీహెచ్ మండిపడ్డారు. మరి కాంగ్రెస్ నాయకులపై కూడా సోషల్ మీడియాలో వార్తలు వస్తే ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. పీసీసీ కమిటీల్లో చాలా మందికి అన్యాయం జరిగిందని ఆరోపణలు వస్తున్నాయన్నారు. కమిటీలో అన్యాయం జరిగిన వారికి న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర పార్టీలో ప్రక్షాళన జరగాలనే దామోదర రాజనర్సింహ చేసిన డిమాండ్



సమంజసమేనన్నారు. పార్టీలో అందరం కలిసి పనిచేయాలని సూచించారు. ఏదైనా ఉంటే పీసీసీ చీఫ్ మాట్లాడాలని.. లేదంటే హైకమాండ్ మాట్లాడాలన్నారు. ఈ విషయాలను ఖర్గే దృష్టికి తీసుకువెళతానన్నారు. దేశంలో చాలా మంది జాతీయ పార్టీలు పెట్టారని, కానీ ఎంతవరకు సక్సెస్ అవుతుందనేదే ముఖ్యమన్నారు. కేసీఆర్ జాతీయ పార్టీ ఎంతవరకు సక్సెస్ అవుతుంది అనేది చూడాలని హనుమంతరావు అన్నారు.

## బహుజనులకు రాజ్యాధికారం దక్కాలి

**బహుజన్ వ్యాలంటరీ ఫోర్స్**
**బివిఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ బాబు నాయక్**



వికారాబాద్ బ్యూరో 15 డిసెంబర్ ప్రజాపాలన : సమాజంలో అధిక శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కేలా పోరాడాలని బహుజన వాలంటరీ ఫోర్స్ రాష్ట్ర కో–కన్వీనర్ బాబు నాయక్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు వంద రోజుల యాత్ర వికారాబాద్ కు చేరుకున్న సందర్భంగా బివిఎఫ్ రాష్ట్ర కో – కన్వీనర్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జి.క్రాంతి కుమార్ స్వాగతం పలికారు. బహుజనులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ఐక్యమత్యంగా కృషి చేయాలన్నారు. బివిఎఫ్ వికారాబాద్ మండల్ కన్వీనర్ రాకేష్, కో – కన్వీనర్ అంతయ్య, మర్పల్లి మండల్ కన్వీనర్ బి. ప్రకాష్, మోమిన్పేట్ మండల్ కన్వినర్ బీ. శ్రీకాంత్, కోటపల్లి మండల్ కన్వినర్ ప్రశాంత్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు జి. క్రాంతి కుమార్, అసెంబ్లీ ఇంచార్జ్ పెద్ది అంజయ్య, నియోజకవర్గ అధ్యక్షులు తలారి రాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇంటివెనుక అరుణ్, వికారాబాద్ మండల్ అధ్యక్షులు యాదయ్య, కోటపల్లి జనరల్ సెక్రటరీ సంతు, మర్పల్లి మండల్ నాయకులు శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ గణేష్, విజయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | – | మేడిపల్లి | – | 9346970159 |
| వెంకటస్వామి | – | మంచిర్యాల | – | 9515048103 |
| ఎం. గైబులు | – | వికారాబాద్ | – | 9704570475 |
| టి.రాంబాబు | – | శేర్లింగంపల్లి | – | 6301925113 |
| సత్య కిషోర్ | – | అమీర్‌పేట | – | 6309723472 |
| బోడ మనోహర్ నంద | – | కరీంనగర్ | – | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | – | ఖమ్మం | – | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | – | మధిర | – | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | – | పాలేరు | – | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | – | మధిర రూరల్ | – | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | – | ఎర్రుపాలెం మండలం | – | 8501020885 |
| బుక్య.శ్రీను | – | బోనకల్ | – | 8688810293 |
| సి.మల్లేష్ | – | ఇబ్రహీంపట్నం | – | 9618028334 |
| దుంపాల రాజేష్ | – | మేడ్చల్ | – | 9000178307 |
| వై.నర్సింహులు | – | తాండూరు | – | 7207677049 |
| టి.సురేష్ చారీ | – | ఆసిఫాబాద్ | – | 9000983108 |
| డి.భాస్కర్ | – | బెల్లంపల్లి | – | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | – | జన్నారం రూరల్ | – | 9493314399 |
| గొట్టె సురేందర్ | – | మంచిర్యాల టౌన్ | – | 9248528680 |
| గొడ్లబాబూరావు | – | తల్లాడ | – | 9848236015 |
| ఎల్.వెంకట్ | – | మందమర్రి | – | 8106891666 |
| మహమ్మద్ హఫీజుద్దీన్ | – | కేతనపల్లి | – | 9701844456 |
| సాయిబాబు | – | భద్రాద్రి కొత్తగూడెం | – | 9603149645 |
| ఎన్.బండయ్య | – | చేవెళ్ల | – | 9959032940 |
| నరేందర్ | – | చేవెళ్ల | – | 9490148304 |
| ఎం.పరమేష్ | – | శంకరపల్లి | – | 7989723793 |
| ఊదిరి మహేష్ | – | చౌటుప్పల్ | – | 9550941419 |
| జి.అర్జున్ | – | శంకరపట్నం | – | 7386777544 |
| ఎం.యాదయ్య | – | చేవేళ్ల నియోజకవర్గం | – | 8328236516 |
| ఎం.మురళీ | – | షాబాద్ | – | 9989770468 |


## మెదడు వ్యాధి నియంత్రణకు చర్యలు చేపట్టాలి: జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



వికారాబాద్ బ్యూరో 15 డిసెంబర్ ప్రజాపాలన : మెదడువాపు వ్యాధి నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సహకరించి తొమ్మిది మాసాల నుండి 15 సంవత్సరాల పిల్లలకు జే ఈ వ్యాక్సినేషన్ వంద శాతం అయ్యేలా సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మెదడువాపు వ్యాధి నియంత్రణకు సంక్షేమ శాఖల అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓలతో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 9 నెలల నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ సంబంధిత శాఖల సహకారంతో జే ఈ వ్యాక్సినేషన్ వంద శాంతం పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో 1 నుండి 5 సంవత్సరాల పిల్లల వివరాలు, 6 సంవత్సరాల నుండి15 సంవత్సరాల పూర్తి వివరాలు వెంటనే అందజేయాలని కోరారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు కుడి కాలుకు, 15 సంవత్సరాలలోపు పిల్లలకు కుడి చేతి రెట్టకు టీకాలు వేయబడతాయని తెలిపారు. వ్యాక్సినేషన్ ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు లేవని, సురక్షితమైనదని తెలిపారు. ప్రతిరోజు ఒక ఏఎన్ఎం 100 మంది పిల్లలకు టీకాలు వేసే విధంగా చూడాలన్నారు. పిల్లల తల్లితండ్రులకు జె ఇ.వ్యాక్సిన్ పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యా శాఖ, ఐసిడిఎస్ శాఖలు గ్రామ పంచాయతీల వారీగా తమ పరిధిలోని పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలలో ఉన్న విద్యార్థుల వివరాలను వెంటనే అందజేసి వ్యాక్సినేషన్ కొరకు వైద్య శాఖకు సహకరించాలని కోరారు. అన్ని మండల కేంద్రాలలో ఎంపీడీవోల ఆధ్వర్యంలో జేఈ వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్య అధికారి జీవరాజ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, వైద్యశాఖ స్టాటిస్టికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రైల్వేస్ చైర్మన్ ను కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు.



బెల్లంపల్లి డిసెంబర్ 15 ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో రైల్వేస్ కు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం, ఇండియన్ రైల్వేస్ చైర్మన్ వినయ్ కుమార్ త్రిపాఠిని గురువారం పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత మరియు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలు, ఢిల్లీలో కలిసి వినతిపత్రం సమర్పించారు.అనంతరం వారు స్థానిక విలేకరులతో చరవానిలో మాట్లాడారు,బెల్లంపల్లి నియోజకవర్గం లోని పలు అంశాలను వారి దృష్టికి తిస్కెల్లడం జరిగిందని, తాండూర్ మండలం రేచిని రోడ్ రైల్వే స్టేషన్లో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేయాలని, బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ అండర్ బ్రిడ్జ్ యధావిధిగా పనిచేయించాలని మరియు నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ లో గ్రాండ్ ట్రంక్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, దక్షిన్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ మరియు రాయ్ పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్, సంపర్క్ క్రాంతి, రైళ్లను నిలుపుదల చేయాలని కోరినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా రైల్వేస్ చైర్మన్ సానుకూలంగా స్పందించారని అన్నారు.

## రైతులు పండించిన పంటలకు మద్దతు ధర సాధించేవరకు పోరాటం




జన్నారం, డిసెంబర్ 15, ప్రజాపాలన: రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఎం.ఎస్.పి సాధించేందుకు పోరాటాన్ని ఆపమని రైతు సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సంకే రవి అన్నారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల సవతీ తల్లి ప్రేమను ప్రదర్శిస్తూదన్నారు. రైతులకు మద్దతు ధర ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పిఎసిఎస్, ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మంచినీటి సౌకర్యంతో పాటు నీడ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారన్నారు. రైతులు ఉదయమే వచ్చి పండించిన వడ్లను కబుర్లు ఆరబోసుకొని మండుటెండలో కూర్చొని అడికాకులు కావలసిన పరిస్థితులు ఉత్పన్నమవుతుదన్నారు. దీంతో వరి సెంటర్లో ఎండకు మంచినీటి ఎండకు మంచినీటి సౌకర్యం లేక రైతులు తీవ్ర అవశలు పడుతుందన్నారు. అధికారులు స్పందించి సదుపాయాలు కల్పించాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


## మున్నూరు కాపు చైతన్య యాత్ర విజయవంతం చేయాలి

**మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్**



వికారాబాద్ బ్యూరో 15 డిసెంబర్ ప్రజా పాలన : డిసెంబర్ 19 నుండి మున్నూరు కాపు చైతన్య యాత్ర ప్రారంభం కానున్నదని, పెద్ద సంఖ్యలో హాజరు కావాలని మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫాం హౌజ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమాశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 జిల్లాలలో మున్నూరు కాపు సామాజిక చైతన్య యాత్ర చేపట్టనున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కుల బాంధవుల ఐక్యత కోసం మున్నూరు కాపు గర్జనను హైదరాబాద్ నడిబొడ్డున నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న మున్నూరు కాపులకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నూరు కాపుల హక్కుల సాధన కోసం మున్నూరు కాపు గర్జనను హైదరాబాద్ నడిబొడ్డున రెండు లక్షల మందితో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలు, 119 నియోజకవర్గాలలో మున్నూరు కాపు చైతన్య యాత్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. మున్నూరు కాపులను ఐక్యం చేయుటకు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొదటగా డిసెంబర్ 19న వేములవాడ మొదటి మీటింగ్ నియోజకవర్గంలో కార్యక్రమం వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో ఏర్పాటు చేశామని తెలిపారు. మున్నూరు కాపులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. మున్నూరు కాపు చైతన్య యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని మున్నూరు కాపు కుల బాంధవులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, మున్నూరు కాపు వికారాబాద్ ఇంచార్జ్ బజ్జు శ్రీధర్, తాండూరు ఇంచార్జ్ పట్లోళ్ళ నర్సిములు, తాండూరు పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ళ బాల్ రెడ్డి, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, జిల్లా కమిటి సభ్యులు, మున్నూరు కార్యవర్గ సభ్యులు రవీందర్, మహిపాల్, నరేష్, సాయన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొంటారు.

## కేశపట్నం పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట



శంకరపట్నం డిసెంబర్ 15 ప్రజాపాలన రిపోర్టర్:ధర్మారం గ్రామానికి చెందిన అరవింద్ అనే యువకుడు హుజురాబాద్ పట్టణానికి చెందిన ఓ యువతి కొంతకాలంగా ప్రేమించుకున్నారు. కొద్దిరోజుల క్రితం వారి తల్లిదండ్రులకు వారి ప్రేమ విషయం చెప్పగా ఇద్దరి కులాలు వేరు కావడంతో పెద్దలు పెళ్ళికి నిరాకరించారు. ఈరోజు సుందరగిరి ఆలయంలో వారు పెళ్లి చేసుకుని కేశపట్నం పోలీసులను ఆశ్రయించారు ఏఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు ఇరువర్గాలకి కౌన్సిలింగ్ ఇచ్చి ప్రేమ జంటకు ధైర్యాన్ని ఇచ్చారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న బూర్గంపాడు మండలం జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపాడు ( ప్రజా పాలన.) :బూర్గంపహడ్ మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉడ్ యార్డ్ గ్రామం నుంచి స్మశానవాటిక వరకు 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న గ్రావెల్ రోడ్డు పనులను పరిశీలించిన బూర్గంపహడ్ జడ్పీటీసీ శ్రీమతి కామిరెడ్డి శ్రీలత అనంతరం గ్రామంలోని స్థానిక యువత జడ్పీటీసి ని కలిసి వాలీబాల్ ఆడుకోవడానికి క్రీడా సామాగ్రిని వితరణ చేయాలని కోరగా వెంటనే స్పందించి వాలీబాల్ కిట్ ని అందజేసిన జడ్పీటీసీ శ్రీలత ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, స్థానిక వార్డుసభ్యులు పాలం దివాకర్ రెడ్డి,తాటి శ్రీనివాస్,స్థానిక బిఆర్ఎస్ నాయకులు పోతిరెడ్డి గోవింద రెడ్డి,వీరబోయిన సంజీవ రావు,పాయం నాగమణి,పాయం రాంబాబు మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



బూర్గంపాడు (ప్రజా పాలన.)బూర్గంపహాడ్ మండల ప్రజల కు ఐటిడిఎ–భద్రాచలం వారి సహకారంతోవైద్య మరియు ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రత్యేక వైద్య నిపుణుల చే, 16.12.2022 అనగా శుక్రవారం ఉదయం 10 గ. నుండి మ. 3 గ. వరకు ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించ బడును. ఈ వైద్యశిబిరం నందుఎంతో అనుభవం కలిగిన స్త్రీలవైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు, శస్త్ర చికిత్స నిపుణులు,సాధారణ వైద్యనిపుణులు, మరియుకీళ్లు,ఎముకల వైద్యనిపుణులు పాల్గొనేదరు. అదేవిధంగా అవసరమైన గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయబడును. అలాగే అన్నీ రక్త పరీక్షలు కూడా చేయబడును.ఈ వైద్య శిబిరమునకు వచ్చిన వారందర్నీ పరీక్షించి, అవసరాన్ని బట్టి ఉచితంగా మందులు ఇవ్వబడును.కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించు కోవాలని కోరుచున్నాము. అని బూర్గంపాడు వైద్యులు తెలిపారు.

## దీక్షలు పూర్తిచేసుకుని శబరిమల యాత్రకై బయలుదేరిన స్వాములు

**రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో 107 మంది స్వాముల యాత్ర**



బూర్గంపాడు (ప్రజా పాలన.) :బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని అయ్యప్ప మాల ధారణ వేసుకున్న స్వాములు దీక్ష పూర్తి చేసుకొని గురువారం మధ్యాహ్నం శబరిమల యాత్రకు బయలుదేరారు. రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో.41 రోజులపాటు ప్రత్యేక శ్రద్ధలతో పూజలు నిర్వహించి అయ్యప్పను స్మరించుకుంటూ పవిత్రమైన దీక్షను పూర్తి చేసుకున్నారు. విజయవంతంగా దీక్షను ముగించుకొని శబరిమల తీర్థయాత్రలకు ఇరుముళ్ళు నెత్తినె ఎత్తుకొని గ్రామ పురవీధులలో పాదయాత్రగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములతో పాటు మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బస్ స్టాండ్ కార్గో పార్సెల్ కొరియర్ సర్వీస్ నడుపుట కొరకు దరఖాస్తుల ఆహ్వానం



శంకరపట్నం డిసెంబర్ 15 ప్రజాపాలన రిపోర్టర్:హుజురాబాద్ డిపో పరిధిలోని కేశవపట్నం బస్టాండ్ లోని లాజిస్టిక్స్ కార్గో పార్సెల్ కొరియర్ సర్వీస్ నడుపుట కొరకు బస్టాండ్ ఆవరణలోని ఖాళీ స్థలం కొరకు శంకరపట్నం మండలం పరిసర ప్రాంతాల లోని ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు హుజురాబాద్ బస్ డిపో మేనేజర్ పి.ఆర్పిత ప్రకటన విడుదల చేశారు. ఆసక్తిగల అభ్యర్థులు హుజురాబాద్ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సెల్ నంబర్ 91542 98559, కరీంనగర్ రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సెల్ నంబర్ 91442 98581 నీ సంప్రదించగలరని హుజూరాబాద్ డిపో మేనేజర్ అర్పిత తెలియజేసారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ



శంకరపట్నం డిసెంబర్ 15 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం వంకాయ గూడెం గ్రామానికి చెందిన చలిగంటి మల్లయ్య అనారోగ్య కారణంతో ఇటీవలే మరణించగా వారి కుటుంబాన్ని ఈరోజు మాది హక్కుల పరిరక్షణ సమితి నాయకుడు సముద్రాల సంపత్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మల్లయ్య కుటుంబ సభ్యులు వంకాయ గూడెం లోని అయ్యప్ప దేవస్థానంలో పని చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఈ పేద కుటుంబానికి ఈరోజు సముద్రాల సంపత్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేస్తూ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిష్ వాసు ,ఆరెపల్లి తిరుపతి, శ్రీకాంత్, మల్లయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంగ్రామ యాత్రకు తరలివెళ్లిన శంకరపట్నం నాయకులు



శంకరపట్నం డిసెంబర్ 15 ప్రజాపాలన రిపోర్టర్:కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్లో గురువారము నిర్వహించే ఐదో విడత ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు వేడుకలకు శంకరపట్నం మండలం బిజెపి మండలాధ్యక్షుడు చల్ల ఐలయ్య ఆధ్వర్యంలో మండలంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు గురువారము మండల కేంద్రం నుంచి భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఐలయ్యతోపాటు నాయకులు దాసరపు నరేందర్, సారయ్య వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమగా నిల్వ ఉంచిన కలప పట్టివేత



జన్నారం, డిసెంబర్ 15, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని జన్నారం, ఇందన్‌పల్లి రేంజ్ పరిధిలో అటవీ అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి కమాన్‌పల్లి, టీజీ పల్లి గ్రామాల్లో దాడులు నిర్వహించి, రూ.49,000 విలువ చేసే టేకు సైజులు, ప్లాంకుల అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేయడం జరిగిందని గురువారం అటవీ అధికారులు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో మూడు నంబర్లు తెలియని బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ బియ్యం పంపిణీ



శంకరపట్నం డిసెంబర్ 15 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం ఆముదాలపల్లిలో ఇటీవల మరణించిన బుర్ర చంద్రయ్య కుటుంబ సభ్యులకు గురువారము గ్రామ సర్పంచ్ బత్తుల మానస 50%న్స్త్ర% ల బియ్యం పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.. మరణించిన చంద్రయ్య కుటుంబాన్ని అన్నిరకాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు దొంగల విజయ, బత్తుల సమ్మయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సంఘం అభివృద్ధి చెందాలంటే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



జన్నారం, డిసెంబర్ 15, ప్రజాపాలన: మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుతోనే ఆ సంఘం అభివృద్ధి చెందుతుందని గురువారం మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి కాశెట్టి లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలోని కాపు సంఘం భవనంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలోని మున్నూరు కాపు సంఘం బలోపేతం చేస్తున్నామన్నారు. కాపుల అభివృద్ధికి సంఘ సభ్యులంతా, మున్నూరు కాపు నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఇట్యాల కిషన్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, లెక్కల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 29నజరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా జనం పాల్గొని జయప్రదం చేయాలి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 15ప్రజాపాలన ప్రతినిధి ఈనెల 29 30 31 తేదీలలో ఖమ్మంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను జప్రదం చేయాలనీ ఈరోజు గోడపత్రికను యాచారం మండల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడు తూ పోరాడి సాధించుకున్న ఉపాది హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తా ఉంది . పేదలకు పట్టేడు అన్నము పెడ్తున్న ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది.మండలంలో భూ సమస్యలు పరిష్కారం కాకుండా కోకొల్లలుగా ఉన్నాయి వాటిని పరిష్కారం చేయాలి ముఖ్యంగా సింగారం తాటిపర్తి కుర్మిద్ద నంది వనపర్తి గ్రామాలకు చెందిన 500 మంది రైతులు తరతరాలుగా పేదలు 1400ఎకరాల భూమి సాగు చేసుకుంటున్న భూములకు వెంటనే పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలి . ఇంటి స్థలం ఉన్న వారికి డబుల్ బెడ్ రూమ్ కోసం ప్రభుత్వం ఇస్తున్న3 లక్షల కాకుండా.5 లక్షలు మంజూరు చేయాలి లబ్ధిదారుల దరఖాస్తులు గ్రామ సభల ద్వారా పారదర్శకంగా తీసుకోవాలి. ఇళ్ల స్థలాలు లేని వారందరికీ గతంలో ఎర్రజెండా నాయకత్వంలో గుడిసెలు వేసిన స్థలాల్లో సర్టిఫికెట్లు ఇచ్చినారు ఆ స్థలాలల్లో సర్టిఫికెట్లు ఇవ్వాలి, ప్రభుత్వ భూములకు ధరణిలో కొత్త పుస్తకాలు ఇవ్వాలి . బాండడ్ లేబర్ కు కొత్త పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి .పట్టా భూములకు భుదానా భూములను సీలింగ్ భూములని తప్పులు పడినందున సరిచేసి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి.ప్రభుత్వం పేదలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ పరిష్కారం చేయాలి లేకపోతే మహాసభల అనంతరం సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమైతాము ఈ కార్యక్రమంలో వ్య కాస జిల్లా కమిటీ సభ్యులు కందుల శ్రీరాములు. రవి లాలు పాల్గొన్నారు,

## వాడి వేడిగా సర్వసభ్య సమావేశం




చేవెళ్ల: (డిసెంబర్ 15), ప్రజాపాలన :సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ జరిగింది. ఈ సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతుంటే సర్పంచులు ఎంపీటీసీలు అధికారులపై మండిపడ్డారు. గ్రామాలలో రైతులు ధరణి పోర్టల్ వచ్చిన నుంచి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ధరణిలో ఉన్న సమస్య క్లియర్ అవ్వాలంటే ఒక ఎకరానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తే చాలు పొద్దు మూకే వరకు సమస్య క్లియర్ అవుతుందని, ధరణి ఒక పైసల దుకాణమని,స్థానిక ఎమ్మెల్యే చేపట్టిన శుభోదయం కార్యక్రమంలో గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుని తొందరగా పరిష్కరిస్తామని చెప్పి వెళ్లారు కానీ ఎక్కడి సమస్య అక్కడే ఉందంటూ, ఈ సమావేశం జరుగుతుంటే ఈ పెచ్చులూడిన బిల్డింగ్ ఎప్పుడు కూలి మీద పడుతుందోననే భయం ఉందని కొత్త భవనం ఎప్పుడూ ప్రారంభోత్సవానికి నోచుకుంటుందని, సమావేశం పూర్తి కాకముందే ఎమ్మార్వో , వారి సిబ్బంది మధ్యలో నుంచి వెళ్లిపోతే గ్రామాలలో ఉన్న భూ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని, ఐదు రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లు గ్రామాలలోకి ఎందుకు రావడం లేదని ఈ మిషన్ భగీరథ పైప్ లైన్ వచ్చి మంచిగున్న పాత పైప్ లైన్లను ఖరాబ్ చేశారని,కొత్త పెన్షన్ లు ఎప్పుడు వస్తాయి గ్రామంలో ప్రజలు మమ్మల్ని తిడుతున్నారని, సర్పంచులు ఎంపీటీసీలు స్థానిక ఎంపీడీవో,ఎంపీపీ పై మండిపడ్డారు. కొన్ని గ్రామాలకు చెందిన సర్పంచులు మా ఊరిలో ఎలాంటి సమస్యలే లేవు అన్నట్టుగా సమావేశానికి డుమ్మా కొట్టారు. సమస్యలు ఇంకేమైనా ఉంటే చెప్పండి నోట్ చేసుకుంటామన్న ఎంపీడీవో, గ్రామాలలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని సర్పంచుల సమాచారానికి వెంటనే రిప్లై ఇవ్వాలని అధికారులకు స్థానిక ఎంపీపీ విజయలక్ష్మి రమణ రెడ్డి సూచించారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు.. యాచకులకు పండ్ల పంపిణీ



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 15, ప్రజాపాలన : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను గురువారం మంచిర్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వాటర్ ట్యాంక్ చౌరస్తాలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి మంచిర్యాల వాసవి క్లబ్స్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ,పట్టణ ఆర్యవైశ్య సంఘం ,పట్టణ ఆర్యవైశ్య వాసవి యువజన సంఘం నాయకులు సంయుక్తంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అలాగే అంతర్జాతీయ వాసవి క్లబ్ పిలుపు మేరకు మంచిర్యాల సాయిబాబా ఆలయం వద్ద భిక్షాటన చేసుకునే యాచకులకు పండ్లు ఆహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షుడు ముక్త శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, వాసవి క్లబ్ క్యాబినెట్ కోశాధికారి పుల్లూరి బాలమోహన్ , వాసవి క్లబ్ అధ్యక్షుడు కేశెట్టి వంశీకృష్ణ , కార్యదర్శి నలమాసు ప్రవీణ్ , రీజియన్ చైర్మన్ వుత్తూరి రమేష్ , జోన్ చైర్మన్ కాచం సతీష్, పట్టణ వైశ్య సంఘం కార్యదర్శి అంచూరి నగేష్, కోశాధికారి ముస్త్యాల శ్రీనివాస్ , యువజన సంఘం అధ్యక్షుడు కంభంపాటి కమలాకర్ , కార్యదర్శి తణుకు శ్రీనివాస్ , నాయకులు కొత్త రాజేశం , రాజేంద్రప్రసాద్, ఎర్రం వెంకటేష్ , చిలువేరు మహేష్ , రావుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేగా ఆధ్వర్యంలో అభివృద్ధిలో దూసుకుపోతున్న పినపాక నియోజకవర్గం మణుగూరు జడ్పిటిసి పోషం నరసింహారావు



పినపాక ప్రజా పాలన: నియోజకవర్గం లోని మణుగూరు అశ్వాపురం బూర్గంపాడు మండలాల్లో పారిశ్రామిక అభివృద్ధి అత్యంత వేగవంతంగా జరుగుతుందని అందుకు ప్రధాన కారణం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావు కృషి పట్టుదల ప్రధాన కారణమని మణుగూరు జడ్పిటిసి శ్రీ పోశం నరసింహారావు అన్నారు గురువారం నాడు పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యంత వేగవంతంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతున్న ఈ ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడం సర్వత్ర ప్రజలు హర్షనీయం అభినందనీయం అన్నారు అందుకు ప్రధాన భూమిక పోషించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ రేగా కాంతారావుకి పినపాక నియోజకవర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు .ఇప్పటికే భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మించడం ద్వారా వేలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం చాలా సంతోషం అన్నారు. మణుగూరు కేంద్రంగా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు కావడం భవిష్యత్తు పారిశ్రామిక విద్యపై ప్రత్యేక కేంద్రీకరణ ఉద్యోగ ఉపాధి అవకాశాలపై చాలా ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు .ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ మండల పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు ,అడపా అప్పారావు, ఎంపీపీ కారం విజయ కుమారి ,సొసైటీ అధ్యక్షులు కురి నాగేశ్వరరావు రైతు సమన్వయ కమిటీ చైర్మన్ రామసాని వెంకట్ రెడ్డిల బి ఆర్ ఎస్ మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు రామిడి రామిరెడ్డి, బొలిశెట్టి నవీన్ మరియు నాయకులు ఎడ్ల శ్రీనివాస్ తాతారమణ ఆవుల నరసింహారావు వేముల లక్ష్మయ్య కవిత రమాదేవి చంద్రకళ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## నియోజకవర్గంలో ప్రతి ఒక పేదకుటుంబానికి అండగా ఉంటా: ఎమ్మెల్యే మంచిరెడ్డి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 15ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం కప్పపహడ్ గ్రామం కి చెందిన పేద కుటుంబానికి చెందిన జంగిలి మల్లేష్ కరోనా సమయంలో కరోనా తో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స ఉండగా చనిపోవడం జరిగింది.చికిత్స కోసం కోసం డబ్బులు ఖర్చు అవగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 60, 000/ రూపాయలు, మంజూరు చేసిన చెక్కుని ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి కృపేష్, మండల్ పార్టీ అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు, ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్నిట్టువీరయ్య పాల్గొన్నారు.

## దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు: విజయ్ సేవాసంస్థ చైర్మన్ శ్రీనివాసరావు..



తల్లాడ, డిసెంబర్ 15 (ప్రజాపాలన న్యూస్)..దాతలు అందించిన ఆర్థిక సాయంతో నిరుపేదలకు తన వంతు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు విజయ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ దొబ్బల శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం తల్లాడ మండలంలోని పలు గ్రామాల్లో విజయ్ స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో చేయూతనందించారు. మండలంలోని అంజనాపురం, తెలగవరం గ్రామాల్లో పలువురు వికలాంగులకు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా అన్నారుగూడెం గ్రామంలో వికలాంగులకు, వృద్ధులకు, నిరుపేదలకు చీరలు పంపిణీ చేశారు. వీటిని సొసైటీ చైర్మన్ దొబ్బల శ్రీనివాసరావు చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నాగసుధ, అనుమోలు రాంబాబు, బాబుసాహెబ్, గ్రామ కార్యర్శులు శ్రీనివాస్, నరేంద్ర, రమ్య, కళ్యాణి, రవి, అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి బూత్ కమిటీలతో పార్టీని బలోపేతం



జన్నారం, డిసెంబర్ 15, ప్రజాపాలన: ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ ఆదేశాల మేరకు గురువారం చింతలపల్లి గ్రామ స్థాయి కమిటీలతో పార్టీని బలోపేతం చేస్తున్నామని, మంచిర్యాల జిల్లా జన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతలపల్లి, నూతన గ్రామ స్థాయి కమిటీ బూతు ఇంచార్జీ సభ్యులను ఎన్నుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో బూత్ కమిటీలను పూర్తి చేస్తున్నామని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వివరించారు. బిఆర్ఎస్ పార్టీని మరింత బలపాతం చేయాలని, గ్రామస్థాయి బూత్ ఇన్చార్జిలకు, కార్యకర్తలకు తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, జన్నారం మండల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్, జన్నారం మండల్ కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, నాయకులు, వోజ్జల రాజన్న, వోజ్జాల లచ్చన్న, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో తెదేపా ప్రచార రథం ప్రారంభం..



తల్లాడ, డిసెంబర్ 15 (ప్రజాపాలన న్యూస్): ఈనెల 21వ తేదీన ఖమ్మంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హాజరుకానున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏర్పాటుచేసిన ప్రచారరథాన్ని గురువారం తల్లాడలో ఆ పార్టీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, కల్లూరు మండల అధ్యక్షులు బానోతు చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రచార రథాలు ప్రతి మండలంలో, గ్రామాల్లో ప్రజలకు మైకు ద్వారా ప్రచారం చేస్తాయని తెలిపారు. ఖమ్మంలో సుమారు లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సరికొండ శ్రీనివాసరాజు, పరుచూరి సురేష్ కృష్ణ, కందుల నారాయణ, కొమ్మినేని సత్యనారాయణ, ఎండి బాబు, కృష్ణ, కొమ్మినేని రాము, కొమ్మూరి అప్పారావు, రావూరి రవి ప్రసాద్, శీలం నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇలా సైలెంట్ గా ఉంటే ఎలా సీత?



'సీతారామం'లో సీత పాత్రతో మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్ తెలుగు ప్రేక్షకులకు ఎంతగా కనెక్ట్ అయ్యిందో చెప్పాల్సిన పనిలేదు. ఒక్క హిట్ అమ్మడికి భారీ ఫాలోయింగ్ని తెచ్చిపెట్టింది. గాళ్స్ సహా కుర్రాళ్లలోనూ క్రేజీ బ్యూటీ మారిపోయింది. సోషల్ మీడియా ఫాలోవర్స్ ని మెరుగు పరుచుకుంది. హిందీలో అన్ని సినిమాల్లో నటించినా రాని గుర్తింపు ఒక్క తెలుగు సినిమాతో దక్కించుకోగల్గింది.మరి అంతగా ఫేమస్ అయిన హీరోయిన్ తెలుగులో నటిగా బిజీ అయిందా? కోటి రూపాయలు పారితోషికం డిమాండ్ చేసే సీన్ ఉన్నా? ఇంకా నత్తనడకనే సాగుతోందా? అంటే అవుననే తెలుస్తోంది. సీతారామం రిలీజ్ నాలుగు నెలలు గడుస్తున్నా ఇంత వరకూ కొత్త సినిమాకు సంతకం చేసింది. హిందీ లో మూడు సినిమాలు చేస్తున్నా..అవేమి భారీ సినిమాలు కావు.కెరీర్ ఆరంభం లాంటి ఛాన్సులే అవి. కానీ తెలుగు అంత గుర్తింపు వచ్చిన ఒక్క సినిమా కి కమిట్ కాకపోవడం అన్నది సీత అభిమానుల్ని కలవరపెడుతుంది.సన్నివేశం చూస్తుంటే కీర్తి సురేష్ తరహాలోనే పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగానే కనిపిస్తుంది. మహానటి తర్వాత కీర్తి సురేష్ ఏ రేంజ్ పాపులర్అయిందో చెప్పాల్సిన పనిలేదు. సౌత్ లో పిచ్చ ఫాలోయింగ్ దక్కించుకుంది.కానీ హీరోయిన్ గా ఎన్ని సినిమాలు చేసిందంటే? గట్టిగా చెప్పుకునే సినిమా 'సర్కారు వారి పాట' మినహా మరోటి కనిపించదు. కొన్ని లేడీ ఓరియేంటెడ్ ప్రయత్నాలు చేసి చేతులు కాల్చుకుంది. ఇప్పుడీ మృణాల్ పరిస్థితి అలాగే కనిపిస్తుంది.కొత్త సినిమాలు కావాలని చేయడం లేదా? లేక! సీత పాత్రలు లాంటివే కావాలని కూర్చుందా? లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు కోసం వెయిట్ చేస్తుందా? అందుకే వచ్చిన అవకాశాల్ని సైతం వదులుకుంటుందా? అన్న సందేహాలు తెరపైకి వస్తున్నాయి. ఏదైనా క్రేజ్ ఉన్నంత కాలమే దున్నకునే అవకాశం . అది చేజారిన తర్వాత చేసేదేమి ఉండదు. ఇప్పటికే మృణాల్ పేరు జనాలు మర్చిపోయే పరిస్థితి ఏర్పడుతుంది.

## రెమ్యూనరేషన్ డబుల్ చేసిన సూపర్ హిట్ సినిమా హీరో



యంగ్ హీరో నిఖిల్ కార్తికేయ 2 సినిమా తో పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లు దక్కించుకున్న విషయం తెల్సిందే. కెరీర్ లో బిగ్గెస్ట్ సక్సెస్ ను దక్కించుకున్న నిఖిల్ కెరీర్ స్పీడ్ అందుకుంది. కార్తికేయ 2 సినిమా సూపర్ హిట్ నేపథ్యంలో ఆయన నటించిన మరో సినిమా 18 పేజెస్ కి మంచి మార్కెట్ క్రియేట్ అయ్యింది.18 పేజెస్ సినిమా భారీ గా ప్రీ రిలీజ్ బిజినెస్ చేయడంతో ముందు ముందు నిఖిల్ అన్ని సినిమాలు కూడా కచ్చితంగా భారీగా వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నిఖిల్ తన పారితోషికంను పెంచాశాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.కార్తికేయ 2 కు ముందు వరకు నాలుగు నుండి అయిదు కోట్ల పారితోషికం ను నిఖిల్ అందుకునేవాడట. కానీ ఇప్పుడు ఆయన పారితోషికం దాదాపుగా రెట్టింపు అయ్యిందట. నిఖిల్ కొత్త సినిమాను కమిట్ అవ్వాలి అంటే ఏకంగా రూ.8 కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి.విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఇటీవల ఒక ప్రముఖ నిర్మాణ సంస్థ ఎనిమిది కోట్ల రూపాయలు ఇచ్చి మరీ నిఖిల్ తో సినిమాను చేసేందుకు ఒప్పందం కుదుర్చుందట. అందులో భాగంగా భారీ మొత్తంలో అడ్వాన్స్ ను కూడా ఇచ్చారనే వార్తలు వస్తున్నాయి.నిఖిల్ ప్రస్తుతం మంచి క్రేజ్ ఉన్న హీరో.. మంచి కథతో సినిమా తీయాలే కానీ పాన్ ఇండియా రేంజ్ లో మంచి వసూళ్లు రాబట్టగల సత్తా ఉన్న హీరో. అందుకే ఆయన పారితోషికం 8 కోట్లకు పెంచడం తప్పేం లేదు అన్నట్లుగా కొందరు నిర్మాతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారట.

## బాబి ప్రామిస్ చేసినా...వీరయ్య ముందే దూకేసాడు!

రిలీజ్ కి ముందు 'గాడ్ ఫాదర్' ప్రచారం విషయంలో ఎలాంటి పరిస్థితులు తలెత్తాయో తెలిసిందే. రిలీజ్ దగ్గర పడుతోన్న యూనిట్ సరిగ్గా ప్రచార కార్యక్రమాలు నిర్వహించలేదని... ఏ ఈవెంట్ కూడా సరైన ప్రణాళికతో నిర్వహించలేదని....ఏకంగా సినిమా టీమ్ కే మీడియా సలహాలు ఇచ్చింది. ఈ విషయంలో మీడియాపై మెగాస్టార్ చిరంజీవి రియాక్షన్ సైతం అంతే సీరియస్ గానూ కనిపించింది.ప్రచారం ఎలా నిర్వహించాలో మీడియా వాళ్లు మాకు చెప్పాల్సిన పనిలేదని..మా సినిమా ఎలా ప్రచారం చేసుకోవాలో మాకు తెలియదా? అంటూ స్వీట్ గా రివర్స్ పంచ్ వేసేసారు. ఈ విషయంలో నెట్టింట కొంత చర్చ జరిగినప్పటికీ వాస్తవాలు గ్రహించి తగ్గాల్సిన వాళు వెనక్కి తగ్గడంతో వ్యవహారమంత సీరియస్ కాలేదు. తదుపరి



ఇలాంటి సమస్యలతు తలెత్తకుండా వాల్తేరు వీరయ్య ముందుగానే అలెర్ట్ అయ్యాడు. ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తోన్న బాబి ప్రచారం విషయంలో లీడ్ తీసుకుని ముందుకొచ్చినట్లు ప్రచారం సాగింది. చిరు అన్ని బాధ్యతలు బాబికే అప్పగించినట్లు వినిపించింది. పీఆర్ టీమ్ ఏం చేయాలన్నా ముందుగా బాబి అనుమతి తీసుకోవాల ని...అతని ప్లానింగ్ ప్రకారమే రిలీజ్ వరకూ అన్ని జరగాలని స్ట్రిక్ట్ ఆదేశాలిచ్చినట్లు వినిపిచింది.మరి అంతకన్నా ముందే వీరయ్య ప్రచార రంగంలోకి దూకేసారా? అంటే అవుననే చెబుతోంది తాజా సన్నివేశం. రిలీజ్ కి ఇంకా సరిగ్గా నెల రోజులు కూడా సమయం లేకపోవడంతో ముందే మేల్కోవడం మంచిదని భావించారో? ఏమో తాజాగా సోషల్ మీడియా వేదికగా వీరయ్య ప్రచారం షురూ చేసినట్లు కనిపిస్తుంది. నిన్నటి రాత్రి మెగాస్టార్ తన ఇన్స్టాగ్రామ్ పేజీ ద్వారా వాల్తేరు వీరయ్యలోని రెండవ పాట ట్యూన్ను లీక్ చేసారు. పాట మాత్రమే కాదు.. వాయిస్ ఓవర్తో కూడిన వీడియోను అప్లోడ్ చేశాడు. దీంతో వీరయ్య ప్రచారం చిరంజీవి లీక్ తోనే మొదలైనట్లు అభిమానులుభావిస్తున్నారు. బాబి ప్రామిస్ చేసినా..ఈసారి చిరంజీవినే డైరెక్ట్ గా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇప్పటికే వీరయ్య ప్రచార చిత్రాలు మెగా అభిమానుల్ని ఆకట్టుకుంటోన్న సంగతి తెలిసిందే. ఇకపై ట్రైలర్ రిలీజ్...ప్రీ రిలీజ్....ఇంటర్వ్యూలు అంటూ టీమ్ బిజీ కానుంది. యూరప్ షూట్ పూర్తికాగానే చిరంజీవి అండ్ కో ఆ పనుల్లోనే బిజీ కానున్నట్లు తెలుస్తోంది.

## శ్రుతిహాసన్ తో బాలయ్య డ్యూయెట్ అదిరిపోయింది!


నటసింహ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'వీరసింహారెడ్డి'. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. నటసింహా ఈ చిత్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మాస్ ట్రీట్ అందించబోతున్నారని చిత్రబృందం చెబుతోంది. మేకర్స్ సినిమాని జోరుగా ప్రమోట్ చేస్తున్నారు.ఇప్పటివరకూ పోస్టర్లు టీజర్ మొదటి పాటతో క్యూరియాసిటీని పెంచడంలో మలినేని బృందం పెద్ద సక్సెసైందనే చెప్పాలి. ఇప్పటికే మొదటి పాట జై బాలయ్యకు అద్భుతమైన స్పందన వచ్చింది.బాలయ్య అభిమానాల్ని ఆపాట విపరీతంగా ఆకట్టుకుంటుంది. తాజాగా కొద్ది సేపటి క్రితమే 'సుగుణ సుందరి' లిరికల్ సాంగ్ ని రిలీజ్ చేసారు. పాటలో బాలకృష్ణ ఏజ్ లెస్ లుక్ తో నవయువకుడిని తలపిస్తున్నారు. శృతి హాసన్ మల్టీ-కలర్ డ్రెస్ లో అందంగా కనిపిస్తోంది.యుగళగీతంలో లీడ్ పెయిర్ అద్భుత నృత్యాలతో అలరిస్తున్నారు. 'సీమా కుట్టిందే.. సిట్టి సీమా కుట్టిందే.. దిల్ కందిపోయే లా..ప్రేమా పుట్టిందే..పిచ్చి ప్రేమ పుట్టిందే' అంటూ సాగే పాట మాస్ లో దూసుకుపోవడం పక్కా. పాట ఆద్యంతం పరుగులు పెట్టిస్తుంది. బాలయ్య అభిమానులు పాటకు స్టెప్పులు అందుకోవాల్సిందే. ఎస్.ఎస్. థమన్ అందించిన ట్యూన్స్ శ్రోతల్ని ఆకట్టుకుంటున్నాయి.డ్యూయెట్ కేటగిరీలో పాట ఆకట్టుకుంటుంది. పాట కోసం ఎంపిక చేసుకున్న లోకేషన్స్ కలర్ ఫుల్ గా బాగున్నాయి. ఈ



పాటకి రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా.. రామ్ మిరియాల.. స్నిగ్ధ శర్మ ఆలపించారు. శేఖర్ మాస్టర్ కోరియోగ్రఫీ చేశారు.ఈ చిత్రంలో దునియా విజయ్- వరలక్ష్మి శరత్కుమార్ తదితరులు నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పై నవీన్ యెర్నేని- వై రవిశంకర్ లు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా మాటలు అందించారు. అన్ని పనులుపూర్తిచేసిన ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

## ఓపెనింగుల్లో 'అవతార్ 2' ప్రకంపనాలు


జేమ్స్ కామెరూన్ 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' 16 డిసెంబర్ 2022న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అవతార్ 2 భారతదేశంలో అత్యధికంగా ఓపెనింగ్స్ సాధించిన హాలీవుడ్ చిత్రంగా అవతరించిందనేది తాజా ట్రేడ్ రిపోర్ట్. ఇప్పటివరకూ భారతదేశంలో రిలీజైన అన్ని హాలీవుడ్ చిత్రాల రికార్డులను 'అవతార్ 2' తుత్తునియలు చేసింది. 'ది వే ఆఫ్ వాటర్' 2022లో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో ఒకటి. ఇది బిగ్ స్క్రీన్ పై మహదాద్భుత దృశ్యాలతో ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుందని ఇప్పటికే విడుదలైన విజువల్స్ వెల్లడించాయి. ఈ చిత్రం 16 డిసెంబర్ 2022న పెద్ద స్క్రీన్లపై అత్యంత భారీగా విడుదలవుతుండడంతో ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలేర్పడ్డాయి.అవతార్




2 ఇప్పుడు అంచనాలకు తగ్గకుండా అన్ని రికార్డులను బ్రేక్ చేస్తోంది. ముఖ్యంగా ఓపెనింగు రికార్డులన్నిటినీ ఇది తుడిచి పెట్టేసిందని ట్రేడ్ చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఆడియెన్ ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తుండడంతో టికెట్ విండోస్ కిటకిటలాడుతున్నాయని ట్రేడ్ చెబుతోంది. ప్రేక్షకులు భారీ అంచనాలతో థియేటర్లకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ సీక్వెల్ కోసం ఇంకా వేచి ఉండలేని పరిస్థితి. కారణం ఏదైనా .. ప్రజల ఉత్కంఠ నడుమ రిలీజ్ కి సిద్ధమైన 'అవతార్ 2' భారతదేశంలోనే అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన హాలీవుడ్ చిత్రంగా అవతరించనుంది. అవతార్ 2 పలు హాలీవుడ్ చిత్రాల ఓపెనింగుల రికార్డులను బ్రేక్ చేస్తోందని సమాచారం. ఇప్పటివరకూ ప్రపంచంలోనే అతి భారీ ఓపెనింగుల రికార్డుతో 'ఎవెంజర్స్: ఎండ్గేమ్ ఇన్ఫినిటీ వార్' స్థిరంగా ఉంది . కానీ ఈ రికార్డును అవతార్ 2 తుడిచి పెట్టేసిందని సమాచారం.

## నిర్మాతగా దిల్ రాజు కోరిక ఏంటో తెలుసా?

టాలీవుడ్ లో వున్న స్టార్ ప్రొడ్యూసర్ లలో దిల్ రాజు శైలి ప్రత్యేకం. ఆటోమోబైల్ రంగం నుంచి డిస్ట్రిబ్యూటర్ గా ప్రయాణం మొదలు పెట్టిన ఆయన ఆ తరువాత నైజాంలో తిరుగులేని డిస్ట్రిబ్యూటర్ గా పేరు తెచ్చుకున్నారు. అదే తరమాలో నిర్మాతగానూ టాలీవుడ్ స్టార్ లతో సినిమాలు చేసిన స్టార్ ప్రొడ్యూసర్ అనిపించుకున్నారు. ప్రస్తుతం తమిళ హీరో విజయ్ తో 'వారీసు'ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగులో 'వారసుడు'గా రిలీజ్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాల్ని దిల్ రాజు వెల్లడించారు.ప్రొడ్యూసర్స్ గిల్డ్ తో పాటు ఇండస్ట్రీలో నిర్మాతల సమస్యలతో పాటు పలు కీలక అంశాలపై స్పందించారు. బడ్జెట్ గురించి మాట్లాడుతూ వెయ్యి కోట్లలో ప్రొడ్యూసర్ చేతికి వచ్చేది ఎంత అనే విషయం గురించి ఎవరూ మాట్లాడరని నిజం మాట్లాడుకుంటే చాలా స్పష్టత వస్తుందన్నారు. పెద్ద సినిమా తెలుగులో రూ.200 కోట్ల గ్రాస్ వసూలు చేస్తే 18 శాతం



జీఎస్టీ 36 కోట్లు పోతాయని దీని గురించి ఎవ్వరూ మాట్లాడరన్నారు. ఇక థియేట్రికల్ రెంటల్స్ రూపంలో 25% 50 కోట్లు పోతే 200 కోట్లలో 110 కోట్లే డిస్ట్రిబ్యూటర్ చేతికొస్తాయన్నారు.ఇక క్యారవాన్ ల గురించి మాట్లాడుతూ అవి లేకుండా షూటింగ్ లేదు.

PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989